ఆంధ్రమహిళ

ఏకైక మహిళాభ్యుదయ మాస పత్రిక

(3)

VOL: XVIII ANDHRA MAHILA MARCH 1962 No. 3

విషయ సూచిక

ఆంధ్రమహిళ

వ్యవస్థాపకురాలు : దుర్గాబాయి దేశ్‌ముఖ్

సంపుటి 18 :: మార్చి, 1962 :: సంచిక 3

ఎన్నికలు

సాధారణ ఎన్నికలు ముగిశాయి. దేశం అంతటిలోనూ, రాష్ట్రాలలోనూ సుస్థిర ప్రభుత్వాలు నెలకొల్పడానికి మరోసారి సన్నాహాలు జరుగుతున్నాయి. అక్కడ అక్కడా చిల్లరమల్లరిగా జరిగిన కొట్లాటలను మినహాయిస్తే దేశంలో మొత్తమ్మీద పోలింగు ప్రశాంతంగానే జరిగిందని చెప్పాలి.

మన రాజ్యాంగం అమల్లోకి వచ్చినతర్వాత, దేశమంతటా ఎన్నికలు జరగడం ఇది మూడోసారి. ఆంధ్రలో ఒకసారి, కేరళలో ఒకసారి, ఒరిస్సాలో ఒకసారిమాత్రం 'మధ్యకాలపు' ఎన్నికలు జరిగాయి. ఆంధ్రలో 1954లో గవర్నరుపాలన ప్రారంభం కావటంవలన 1955లో మధ్యకాలపు ఎన్నికలు జరిగాయి. తత్కారణంగా, 1957లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఆంధ్రప్రాంతంనుంచి లోక్‌సభకి ఎన్నికలమాత్రం జరిగాయి. తెలంగాణా ప్రాంతంనుంచి మాత్రం, శాసనసభకి, లోక్‌సభకు కూడా ఎన్నికలు జరిగాయి.

ఆంధ్రప్రదేశ్ నిర్మాణానంతరం రాష్ట్రం అంతటిలోనూ ఎన్నికలు జరగడం ఇదే మొదటి. ఈఎన్నికల్లో ప్రత్యేకలక్షణాలు కొన్ని ఉన్నాయి. ఇదివరకు ఆంధ్రశాసనసభలో 301మంది ఎన్నికోబడిన సభ్యులుండేవారు. పటాస్కర్ తీర్పుఫలితంగా, మనరాష్ట్రంలో మన సరిహద్దులు మారాయి. ద్విసభ్యనియోజక వర్గాలలో ఒకటి, మదరాసుకి పోయింది. అందువల్ల ఇప్పుడు 300మంది సభ్యుల్ని ఎన్నుకోడం జరిగింది. ద్విసభ్య నియోజక వర్గాలపద్ధతి ఇదివరలో షెడ్యూల్డు కొందరి అభ్యర్థుల ఓటమికి దారితీసింది. అందుకే దానిని రద్దుచెయ్యటం జరిగింది. నియోజకవర్గాల సంఖ్య పెరిగింది. షెడ్యూల్డుకులాల, తెగల అభ్యర్థుల ఎన్నికకి అందరూ ఓటర్లు కావటంవల్ల ఆ అభ్యర్థులకే మిగిలిన కులాలవారి సాన్నిహిత్యం సిద్ధించింది.

మరోపద్ధతి ఈఎన్నికల్లో మార్కింగు పద్ధతి ఓటింగు ప్రవేశపెట్టడం. ఆంధ్రప్రదేశ్‌లో చింతపల్లి నియోజక వర్గంలోతప్ప, మిగిలిన అన్నిచోట్లా ఈపద్ధతి అమల్లోకివచ్చింది. కొత్తపద్ధతి నిరక్షరాస్యులైన ఓటర్లకి అర్థం కాదనే భయం, ఎన్నికలముందు కొందరు వ్యక్తం చేశారు. ఆ భయం సహేతుకమైనది కాదని ఎన్నికలు రుజువు చేశాయి. పట్టణవాసుల కంటె పల్లెటూరి వారు పురుషుల కంటె, స్త్రీలు, చదువుకున్న వారికంటె చదువు కోడానికి అవకాశాలు తక్కువున్నవారు ఎక్కువగా పాల్గొన్నట్లు పత్రికల్లో వచ్చిన వార్తలని బట్టి తేలుతూంది. కొత్తపద్ధతి అమల్లోకి తేవడంవల్ల ఎన్నికల ఏర్పాట్లు సులభమయ్యాయి. ఫలితాలు త్వరగా ప్రకటించడానికి అవకాశం ఏర్పడింది. ఎన్నికలకయ్యే ఖర్చు తగ్గింది.

ఇవన్నీ హర్షించతగిన విషయాలేఐనా, ఒక విచారకరమైన విషయం స్పష్టంగా కన్పిస్తూంది. జనాభాలో స్త్రీలసంఖ్య అధికం. ఓటింగులో కూడా స్త్రీలు ఎక్కువగా పాల్గొన్నారీమారు. కళాశాలల్లోను, పాఠశాలలోనూ విద్యార్థినుల సంఖ్య పెరుగుతోంది. ఉద్యోగినుల సంఖ్యలో కూడా పెరుగుదల కనిపిస్తోంది. కాని సంక్షేమ ప్రభుత్వ కార్య నిర్వాహణలో స్త్రీల అభిప్రాయ ప్రకటనకి దోహదం కల్పించక పోవటం అన్యాయమే.

స్త్రీలకు ప్రత్యేకంగా నియోజక వర్గాలుండాలని ఇప్పుడు ఎవరూకోరరు. అభ్యర్థులను నిర్ణయించడంలో స్త్రీలకు అన్ని రాజకియ పక్షాలు అన్యాయం చేశాయి. 300 మంది సభ్యులుగల శాశనసభకి 979 అభ్యర్థుల నిలబడితే అందులో కేవలం 26 గురే స్త్రీలుండడం అన్యాయం.

మన దేశ పరిపాలనా వ్యవస్థలో స్త్రీలకెంత తక్కువ స్థానముందో ఈ అంకెలే తెలుపుతున్నాయి. అభ్యర్థినులుగా నిలబడి పోటీ చేయడానికి స్త్రీలు ముందుకు వచ్చిన చోట్లకూడా, వారికి అవకాశం లభింపచేయకపోవడం అన్యాయమే.

ప్రస్తుత శాసనసభలో సభ్యురాండ్రుగా శ్రీమతులు అమ్మన్న రాజా, ఎల్లాప్రగడ సీతాకుమారి, టి. లక్ష్మీకాంతమ్మ ప్రభృతులు స్త్రీ సమస్యలపట్ల సభవారి దృష్టిని కేంద్రీకరింపచేసి, స్త్రీలోకానికి ఎంతో సేవచేశారు. వారు వచ్చే శాసనసభలో ఉండరు. కొత్త శాసనసభను, శాసన సభ్యులను, సభ్యురాండ్రను ఆహ్వానిస్తూన్న మనం వారికి కృతజ్ఞతల తెలుపుకోవాలి.

సభ సర్వ సభ్య సమావేశము

ఆంధ్ర మహిళాసభ సర్వసభ్యసమావేశము 17–2–62 సాయంకాలము ఆంధ్ర మహిళాసభా భవనములో జరిగినది. చాలామంది సభ్యులు హాజరైరి. శ్రీమీర్జాపూరు రాణీగారు అధ్యక్షత వహించిరి. శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్‌గారు సభయొక్క వివిధశాఖల కార్యక్రమములను గురించి వ్యక్తపరచిరి. ఆంధ్రమహిళాసభ రజతోత్సవము జయప్రదముగా జరుగుటకు వీలైనంత వరకు తోడ్పడవలసినదిగా సభ్యుల నందరిని హెచ్చరించిరి. సభమెంబర్ల ద్వారా 10,000/. రూపాయలు వసూలైనదనియు మరియు మీర్జాపూరు రాణీగారు, శ్రీమతి కాశీనాథుని రామాయమ్మగారు చెరియొక 1000 రూపాయలు విరాళములుగా ఇచ్చిరనియు సభ్యులకు తెలియజేసిరి. మరియు డాక్టర్ యస్. రాధాకృష్ణన్‌గారు మే 18వ. తేదీని రజతోత్సవమునకు ప్రారంభోత్సవము చేయుటకు అంగీకరించిరనియు, మైసూరు మహారాజా

ఈ సంవత్సరములో ఈ దిగువ వారు మనసభకు వచ్చిరి.

శ్రీనానిక్ పట్వర్ధన్.
శ్రీమిస్టర్ అండ్ మిస్టేర్ మైల్సు క్లిఫర్ట్
శ్రీమతి లక్ష్మి మజుమ్‌దార్.
శ్రీమతి రుక్మిణీమీనన్‌గారు.
Clare spurgin (J.P.)
Magistrate's House, London.
1 Cln. MacIntyne.

గారు, కడపటి దినము 20వ. తేదీన అధ్యక్షతవహించుటకు అంగీకరించి రనియు సభ్యులకు తెలియజేసిరి.

శ్రీమతి బి. కృష్ణవేణమ్మగారు ట్రస్టీపదవికి రాజీనామా అందచేయగా సర్వ సభ్యసమావేశము వారు అంగీకరించిరి. కృష్ణవేణమ్మగారు సభ ప్రారంభించినప్పటినుండి చేసిన సేవను కొనియాడుచు సర్వసభ్య సమావేశము వారు తీర్మానించిరి. శ్రీమతి శివలంక కామాక్షమ్మగారిని ఆమెస్థానములో ట్రస్టీగా ఎన్నుకొనిరి. సర్వ సభ్యసమావేశమునాడు డాక్టర్ సి. డి. దేశ్‌ముఖ్ గారిని, శ్రీదువ్వూరి నరసరాజుగారిని, శ్రీవిద్యాలంకారుగారిని యావజ్జీవ ట్రస్టీలుగా, నియమించుటకు ట్రస్టుబోర్డు వారినికోరిరి.

ట్రస్టుబోర్డు సమావేశము

ఆంధ్రమహిళాసభా ట్రస్టుబోర్డు సమావేశము 17-2-,62న ఆంధ్రమహిళాసభా భవనములో జరిగినది. శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌గారు అధ్యక్షతవహించిరి. శ్రీమతి మీర్జాపూరు రాణీగారు శ్రీమతి లక్షలమ్మగారు. శ్రీమతి. బి. కృష్ణవేణమ్మగారు, శ్రీమతి ఎస్. కామాక్షమ్మగారు, శ్రీపురం ప్రకాశరావుగారు, శ్రీబి. వి. డి. నారాయణరావుగారు, శ్రీ వి. హనుమంతరావుగారు, శ్రీడాక్టరు. ఎ. వి. అవధానిగారు హాజరైరి. ట్రస్టీలసంఖ్య 17వ వరకు పెంచుటకు సర్వసభ్య సమావేశమువారు చేసిన తీర్మానమును ఆమోదించిరి.

రజతోత్సవ సంఘ సమావేశము

ఆంధ్రమహిళాసభ రజతోత్సవ సంఘ సమావేశము 19-2-'62 సాయంకాలము 5 గంటలకు ఆంధ్ర మహిళా సభా భవనములో డాక్టరు సి. డి. దేశముఖ్‌గారి అధ్యక్షతన జరిగినది. వారు శ్రీపిఠాపురం యువరాజాగారు, శ్రీమతి అమీన్ ఖలీల్‌గారు, శ్రీమతి అంబుజమ్మాళ్ గారు మొదలగు సభ్యులు హాజరైరి. శ్రీచిర్లసత్యనారాయణగారు రజతోత్సవవిందు ఇచ్చెదననియు ఆవిందు కయ్యే ఖర్చు 5000/ రూ. వారే భరించెదననియు తెలియజేసిరి. గానన్‌డంకర్లీ కంపెనీ డైరెక్టరు శ్రీ పి. యస్. సుబ్రమణ్యంగారు రజతోత్సవమునకు కావలసిన పెండాల్సునకు అయ్యే ఖర్చునుభరించెదనని తెలియజేసిరి. శ్రీ సేతురామన్‌గారు 1001/ రూ శ్రీ యువరాజాగారు; వారిసతీమణిచెరి 1200/-రూ విరాళముగా ఇచ్చెదననియు తెలియజేసిరి. శ్రీమతి మీర్జాపూరు రాణీగారు, శ్రీమతి కాశీనాథుని రామాయమ్మగారు చెరియొక 1000/-రూ ఇచ్చినట్లు కమిటీవారికి తెలియజేస్తూ శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్‌గారు వారిని అభినందించిరి.

మే 18వ. తేదినుండి మే 20వ. తేదీవరకు జరుగనున్న రజతోత్సవ కార్యక్రమమును నిర్ధారణచేసిరి.

ఆంధ్ర మహిళాసభ విద్యార్థినుల 'పేరంట్స్‌డే'

మద్రాసు, ఫిబ్రవరి 19 ఆంధ్రమహిళాసభ అధ్వర్యములోని మహిళా విద్యాలయం, ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూట్, నాగేశ్వర శిశువిహార్, ఎలిమెంటరీ స్కూళ్ల విద్యార్థినీ విద్యార్థుల తలిదండ్రుల సమావేశ దినోత్సవం గతసాయంత్రం వనితా బాలవిహార్‌లో శ్రీమతి దుర్గాబాయ్ అధ్యక్షతన జరిగింది.

విద్యార్థినుల స్వాగత వచనాలనంతరం శ్రీమతి దుర్గాబాయ్‌దేశముఖ్ మాటలాడుతూ ఆంధ్రమహిళాసభ కృషివల్ల 6000 మంది స్త్రీలు స్వతంత్రజీవనము గడుపుతున్నారన్నారు. 3-8 ఏండ్లమధ్య వయస్కులైన పిల్లలకోసం ప్రారంభించిన ఎలిమెంటరీ స్కూలుకు కీ॥ శే॥ దేశోద్ధారక శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు, వారి కుమార్తె ఉచితంగా స్థలం యిచ్చారనారు ఎలిమెంటరీ స్కూలు క్రమాభివృద్ధిని వివరించారు. మే నెలలో ఆంధ్ర మహిళాసభ రజతోత్సవానికి భారత ఉపరాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ ప్రారంభోత్సవంచేస్తారని చెప్పారు.

తరువాత డా॥ సి. డి. దేశముఖ్ మాటలాడుతూ, విద్యాసంస్థలను నడపటానికి ప్రభుత్వంకంటే అనుభవమున్న ప్రైవేటు సంస్థలు చాలా తగివున్నవన్నారు. మహిళా విద్యాలయం విద్యార్థినులు మెట్రిక్యులేషన్ పరీక్షల్లో 80-100 శాతము ఉత్తీర్ణులవుతుండటమును శ్రీదేశముఖ్ ప్రశంసిస్తూ, మహిళాసభ విద్యారంగంలోనే గాక, మహిళలు తమ జీవితాలను తీర్చి దిద్దుకోగలిగేట్లు సాంఘిక, ఆర్థిక రంగాలలోకూడా కృషిచేస్తున్నదని, అన్నిరకాల అసౌకర్యాలకు లోనైన మహిళలకు

హైస్కూలుచేసే ఉద్దేశమున్నదని శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ చెప్పిన విషయాన్ని ప్రస్తావించి, ఈవిషయంలో ప్రభుత్వము, ప్రజలు, పిల్లల తలిదండ్రుల సంపూర్ణ విశ్వాసంతో జాగ్రత్తగా కృషిచేయాలని శ్రీదేశ్‌ముఖ్ సలహాయిచ్చారు.

తరువాత స్వాగతగీతంతో ప్రారంభమైన విద్యార్థినుల వినోద ప్రదర్శనలు- గీత, స్వర్ణకుమారి, బేబీ శశికళల నృత్యాలు, రమణీబాయ్ 'చిలుకపాట' అభినయము, పరివర్తన నాటిక ప్రదర్శన వగైరా తలిదండ్రులకు ఆహ్లాదాని కల్గించినవి. (ఆంధ్ర పత్రికనుండి)

ఆంధ్ర మహిళాసభ 'పేరంట్స్‌డే'

మహిళా విద్యాలయం, పారిశ్రామిక శాఖ, నాగేశ్వర శిశువిహార్, ఎలిమెంటరీ స్కూలు వారు, మల్లమ్మదేవి వసతిగృహములోని విద్యార్థినులు పేరెంట్సుడే ఉత్సవము 18-2-'62 వనితాబాలవిహార్‌లో జరిగినది. చాలమంది విద్యార్థినులు, వారి తల్లితండ్రులు హాజరైరి.

SILVER JUBILEE CELEBRATIONS.

Andhra Mahila Sabha has completed 25 years of service to the Cause of Education and Welfare of Women and Children. Its Silver Jubilee will be celebrated in May this year.

Dr. S. Radhakrishnan will inaugurate the celebration on the 17th May'62 and the *Maharaja of Mysore* will preside over the concluding function on the 20th. *Sri Jawaharlal Nehru* is expected to declare open the Silver Jubilee Hall of the Andhra Mahila Sabha on the 19th.

The Arts and Crafts Exhibition arranged in connection with the celebration will be declared open by *Smt. Kamala Devi Chatopadhyaya* on the 17th. The Handicrafts Institutes at Hydrabad, Bombay and Calcutta and other womens organisations are participating. Distinguished workers in the field of womens education and Social Welfare all over Andhra and Madras and the rest of India are taking part in the programmes arranged in connection with Silver Jubilee.

స్త్రీలు నిర్వహించ తగిన పనులు

“ఇయంగేహేలక్ష్మి”- “ఇంటికి ఇల్లాలు” అన్న సాంప్రదాయం మనదేశంలోనే కాదు, యావత్ప్రపంచంలోనూ ఉన్నదే. ‘స్త్రీ అబల’ ఆమె ఇంటి పనులుమాత్రమే చేయాలి. కష్టపూరితమైన పనులు పురుషులు చేయాలి, అనడంకూడా అన్నిచోట్ల పరిపాటయినదే. అంతేకాదు, స్త్రీలుచేసే ఉద్యోగాలు, వారికోసం కేటాయించే ఉద్యోగాలు, పురుషుల పనులకన్న తేలికయినవని భావించడంకూడా జరుగుతోంది. కాని స్త్రీలు, సాంప్రదాయసిద్ధంగా చేస్తున్న పనులు అంత శ్రమతో కూడినవి కావనడం సత్యరాహిత్యమైనమాట. ఇంటి పనులు మామూలుగా అన్ని దేశాలలోనూ స్త్రీలు చేసే పనులూకూడా పురుషులు చేసే పనులంత శ్రమతో కూడినవని, వీటికోసం పురుషుడెంత కష్టపడాలో ఇంటిపనులకోసం స్త్రీలుకూడా అంతకష్టం శ్రమ పడాలని జర్మనీలోని సుప్రసిద్ధ శాస్త్రీయ పరిషత్తుఅయిన మేక్సుప్లాంక్ ఇన్‌స్టిట్యూట్ వారు నిరూపించారు.

వీరి పరిశోధనల ననుసరించి అన్నిటికన్న దేహశ్రమ ఎక్కువ కల్గచేసేది బాలే నృత్యం. దానితర్వాత ఇంటిపని. ఇవికాక మామూలుగా స్త్రీలు నిర్వహించడానికి ఉద్దేశించిన నర్సులు, వంటలక్కలు మొదలయినవారు ఉద్యోగాలు కూడా మేక్స్‌ప్లాంకు వారి పరిశోధనల ననుసరించి పురుషులు నిర్వహించే పనులకన్న కష్టమయినవనీ, అధిక శ్రమతోకూడినవనీ తెలుస్తోంది. మరో చిత్రమయిన విషయం. పరిశోధనాలయాలలోనూ, మెషీనుషాపులలోనూ ఇంతవరకూ పురుషులు మాత్రమే నిర్వహించగల రనుకుంటున్న చాలాపనులు స్త్రీలు అతి తేలికగా నిర్వహించగలరని వీరు సూచించారు.

మేక్సుప్లాంక్ పరిషత్తువారు తమ పరిశోధనలని ఉచ్ఛ్వాస, నిశ్వాసలని కొలవడానికీ, ఎంత ప్రాణవాయువు తీసుకున్నదీ తెలియడానికి ఉపకరించే రెస్పిరేషన్ గాస్ మీటర్లతో తమ ప్రయోగ చర్యలు సాగించారు. పడ్డ శ్రమకి కావల్సిన ప్రాణవాయువుని పీల్చుకోవడం జరుగుతుంది. గనుక ఈ మీటర్లవల్లవారు ఏపని కష్టమయినదో, తేలికగా పరిషత్తువారు నిర్ణయించగలిగారు. మానసిక శ్రమ, ప్రవృత్తి ఎంత కల్గచేస్తుందో, చెప్పేయంత్రాలేవీ లేనిమాట నిజమేకాని, ‘పాడిందే పాడరా’ అన్నట్టు ఒకశేరకం పనులు, అంట్లు తోమడం, కంచాలు కడగడం వంటివి, చాలా విసుగు కల్గచేసి మానసికశ్రమకి తోడ్పడతాయనికూడా వీరు సూచించారు.

ఇంటిపనులు, వంటపనులు కష్టమయినవన్నమాట నిజమేకాని, యీ పనుల శ్రమ తగ్గించడానికి కనిపెడుతున్న పరికరాల ఉపయోగంకూడా, మనస్తత్వరీత్యా అంత శ్రమ కల్గచేస్తుందని వీరి అభిప్రాయం. పడక కుర్చీలో కూర్చొని, మీటలు నొక్కితే, అన్ని పనులు అయే వంటిల్లు ఉండాలని ప్రతివనిత కలలు కనడం నిజమే అయినా, దానివల్లకూడా అధిక శ్రమవల్ల నష్టం ఎంత కల్గుతుందో, అసలు పనిలేకపోవడం వల్లకూడా అంతనష్టం కల్గుతుందని వీరు సూచించారు.

అణుధార్మిక శక్తివలన కలుషితమయిన మంచినీటిని శుభ్రపర్చు విధానము

ప్రపంచంలో వాతావరణంలో అణుధార్మికశక్తి ప్రభావం రోజుకిరోజూ పెరుగుతోంది. అగ్రరాజ్యాలు కొత్తకొత్త మారణాస్త్రాలు కనిపెట్టడంకోసం అఖండమైన శక్తిగల అణుబాంబులు, హైడ్రోజెన్ బాంబులు మొదలయినవాటినిగురించి చేసేపరిశోధనల ఫలితంగా తాగేనీరు, పీల్చేగాలి కలుషితమవుతున్నాయి. మన దేశంలో ప్రస్తుతానికి అణుధార్మికశక్తి ప్రభావం, యూరప్‌లోనూ, అమెరికాలోనూ ఉన్నంత ఎక్కువ లేనప్పటికీ, లోగడ పేల్చిన 50 మెగాటన్నుల బాంబువల్ల మన దేశంలోకూడా దాని ప్రభావం పెరిగిందని తెలుస్తోంది.

ఈ యేభయి మెగాటన్నుల బాంబు ప్రయోగచర్యవల్ల ఉత్పన్నమయిన అణుధార్మిక ధూళిగల మేఘాలు, ప్రస్తుతం అట్లాంటిక్ సముద్ర ప్రాంతంపై ఉన్నాయి. ఈ సంవత్సరం మొదటి రెండు మూడు నెలలలో, ఈ మేఘాలలోధూళి, నేలమీదను, సముద్రాలలోనూ పడడంవల్ల వాటి దుష్ఫలితాలు విశదం కాగలవని, జర్మన్ శాస్త్రజ్ఞులు, అణుధార్మిక విషయాల నిపుణులు భావిస్తున్నారు. ఈలోగా జర్మనీలో వాటి దుష్ఫలి

తాలని తొలగించడానికి తాగేనీరు, తినే వస్తువులు, అణుధార్మికశక్తి ప్రభావానికి గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలనీ, జర్మనీలో ప్రజాసంస్థలలోనూ, పార్లమెంటులోనూ, రాష్ట్ర శాసనసభలలోనూ హెచ్చరిక జరిగింది. దానిపై పరిశోధనలు జరిపి తగు రక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

జర్మనీలోని దక్షిణ బవేరియా రాష్ట్రంలో ఇప్పటి కప్పుడే వారు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీ, అణుధార్మిక ధూళివల్ల మంచి నీటి వనరులతో నీరు కలుషితమయిందనీ, దానికై ప్రభుత్వం సరఫరాచేసిన మందులతో నీరు శుభ్రపర్చు కున్న తర్వాతనే తాగవల్సిందనీ హెచ్చరికచేశారు.

మ్యూనిచ్ విశ్వవిద్యాలయంవారు బవేరియా రాష్ట్రంలో విషపూరితమైన నీటిని శుభ్రపర్చడానికి కనిపెట్టిన మందు ఉపయోగం గురించి ప్రత్యేక పరిశోధనలు సాగిస్తున్నారు. వీరి ప్రయోగ చర్య కోసం మూడువందల ఏభయి యూనిట్లవరకూ అణుధార్మికప్రభావం గల నీటిని తయారుచేశారు. దానిలో కొత్తగా కనిపెట్టిన మందుని కొద్దిగా కలిపి, నీరు వడపోసి, దానిలో అణుధార్మిక ప్రభావం ఎంత మిగిలిందో కొలిచి చూశారు. అది 350 యూనిట్ల నుంచి 72 యూనిట్లకి తగ్గిపోయింది. 72 యూనిట్ల వరకూ అణుధార్మిక ప్రభావం దుష్ఫలితాలు కల్గ చేయదని శాస్త్రజ్ఞులు అభిప్రాయపడుతున్నారు. ఈ కొత్త పదార్థంకన్న మంచివాటికోసం జర్మనీలోనూ, యితరత్రానూ పరిశోధనలు జరుగుతున్నాయి.

"ఇంట్రా"

ఒరుల ధనమునను, విద్యా
పరిణతిని, తేజమునను, బలమునను, మనం
బెరియఁగ సహింపనివాడు న
న్నరుడుండు దరిలేని తెగులంబున నరినా ! (మహాభారతం)

అందగాడ నేస్తునితో బొందగాడ నేస్తు
బొందగాడ నేస్తునితో అందగాడని సరస. (సుమతీయం)

అనూ—అనూ

అనూరాధ ఎంతచిన్న పిల్లో అంత చురుకైనది. కళ్ళల్లోనే ఉట్టిపడుతూ వుంటాయి తెలివితేటలు. చురుకుతనానికితోడు యాపని, గుణవంతురాలూను. చిన్నప్పట్నుంచి మా కుటుంబంతో ఎంతో సన్నిహితంగా వుంటూ వుండేది. మా యిద్దరియిళ్ళు ప్రక్క ప్రక్కనే అవడం మూలంగా, అనూగూడా వాళ్ళతల్లి దండ్రులకు పెద్ద కూతురవడంవల్ల, తొలిబిడ్డ శ్రీమహాలక్ష్మిలా ఆడపిల్ల అవడంచేత, ఎంతో గారాబంతో పాటువచ్చేమకురుతనాలు, పట్టుదలలుగాక మంచి బుద్ధులే అలవడ్డాయి. చదువులోగూడా అందరికంటే ముందంజవేస్తూ వచ్చింది. అందుకని గవర్నమెంటువారిదైతేనేం, కాలేజి, హైస్కూళ్ళవి అయితేనేం, స్కాలరుషిప్పుతోనే దాదాపు చదువంతా పూర్తి చేసిందని చెప్పవచ్చు.

ఇరుగూ పొరుగూ అవటంచేత తరచుగా మాయింటికివచ్చి మా తమ్ముడు రఘుతో చనువుగా మాట్లాడుకోవడం, పాఠాలు చెప్పించుకోవడం చేస్తూవుండేది. ఒక్కొక్కసారి మా రఘుగాడే అనూ దగ్గర చదువుకోవాలేమో అన్నంత చిత్ర విచిత్రమైన సమస్యలు, ప్రశ్నలు వేస్తూవుండేది. మా రఘు నల్గురు ఆడపిల్లల తర్వాత పుట్టిన ఒక్క మగబిడ్డ కావడంచేత, చిన్నప్పట్నుంచి ఎంతో అల్లారుముద్దుగా పెరిగాడు. అదిగాక చిన్నతనంలోనే తల్లి కరువయినాడనే కారణంతో అందరూగూడా ఎంతో గారాబంగా చూచేవారు.

రఘుగాడు చిన్నతనంలోనే, అంటే ఇంకా కాలేజి చదువు ప్రారంభించకముందే, ముద్దుగా వివాహం చేయడమయింది. రఘుతోతనతర్వాత ఇంకెవరూ చిన్నపిల్లలు తనతో ఆడుకునేందుకుగాని, అల్లరిచేసేందుకుగాని ఇంట్లో లేకపోవటంచేత "అనూ" అంటే ఎంతో సరదాగాను, అప్యాయంగాను వుండేవాడు. మాతోబాటే అనూరాధను తన చిన్న చెల్లెలుగాగా చూసుకుంటూ వుండేవాడు. రఘు కాలేజి చదువు పూర్తిచేసి, ఊరువదలి వెళ్ళడం యిష్టంలేక, అదే కాలేజిలో అధ్యాపక వృత్తికి పూనుకున్నాడు. సరిగ్గా అదే సమయానికి మా మరదలు కాపురానికి వచ్చింది. యింట్లో మా తమ్ముడు మరదలు చిలకా గోరింకల్లాగా తిరుగుతూ వుండడం, చదువుఅయిపోగానే ఉద్యోగం లభించడం, అందులోనూ ఉన్నఊళ్ళోనే అదిదొరకడంచేత, మా అందరికి ఎంతో ఆనందంగా వుండేది. ఇటు మారఘు అధ్యాపక వృత్తిలో కాలేజిల్లో చేరడం, అటు అనూరాధ విద్యార్థినిగా అదే కాలేజిలో చేరడం, రెండూ ఒకేసారి సంభవించాయి.

మా మరదలు కాపురానికి వేసవి సెలవలలో రావడం, ఆ సమయానికి హైస్కూలు చదువుపూర్తి చేసుకొని అనూరాధ తన తాతగారింటికి వెళ్ళడం చేత, వారిద్దరికి పరిచయం అయ్యేఅవకాశం కలగలేదు. ఒక సాయంకాలం 'రఘు' కాలేజినుంచి వచ్చి తన పడకగదిలో వున్నప్పుడు రఘూ అని పిలుస్తూ అనూరాధ సరాసరి యింట్లోకి పరుగెత్తుకుని వచ్చింది. అనూ నాజూగ్గా, పల్చగా, ఎర్రగా కండ్లమీద సులోచనాలతో ఎంతో చక్కగా వుంటుంది. కొంతమంది నవ్వుతూవుంటే ఆ ముఖం ఏడ్చినట్లుగా కన్పిస్తుంది. కొంతమంది మాట్లాడుతూవుంటే, 'అబ్బ! ఎప్పుడు మాటలయిపోతాయా' అని భయం వేస్తూ వుంటుంది. కొంతమందిని చూస్తేనే 'ఎలా బ్రహ్మ పుట్టించాడా' అనిపిస్తుంది. కాని అనూరాధ వారిలోకి చేరిందిగాదు. అనూరాధను కోపం వచ్చినప్పుడు చూస్తేనే, సాధారణంగా కోపించాడు. ఎంతో అందంగా వుంటుంది. మిలమిలలాడే కళ్ళు, మిసమిసలాడే పసిమిఛాయా, తెల్లదానిమ్మ గింజలవంటిపళ్ళు, వర్ణన ఎందుకు! ఎంతో అందంగా వుంటుంది. ఆమె నవ్వుతుంటే గులాబివిచ్చినట్లుంటుంది. ఆమె వ్రాస్తున్నప్పుడు చూస్తే, ముత్యాలు గుమ్మరించినట్లుంటుంది. ఆమె పలుకులు వింటుంటే సంగీతం విన్నట్లుంటుంది. అలాటి అమ్మాయి గుంత చాలాగా "రఘు" అని పేరుపెడుతూ స్వతంత్రంగా ఇంట్లోకి గంతులుకుంటూ వస్తుంటే, మా మరదలుకల్లు లక్ష్మికి చెప్పలేనంత ఆశ్చర్యమేసింది. అదే మొదటి సారి చూడడంవల్ల, 'ఎవరీ అమ్మాయి? యింత చొరవగా, చాలాకగా, తనభర్త పేరు సరాసరి ప్రయోగిస్తూ వస్తోంది. పరాయి మగవానిదగ్గరకు (అనూకి) అనే సందేహం, సందేహంతోపాటు కొంచెం అనుమానం, దానిమీద కోపం, అంతకుమైన ముఖకవళికలు మారిపోవడం, అదివారికి సహజమైనవన్నీ ఒక్కసారిగా జరిగాయి. అది లక్ష్మియొక్క తప్పని నేననుకోను. ఆమె పెరిగిన పరిసరాల వాతావరణం అలాంటిది. చిన్నతనం నుంచి పల్లెటూరిలో అజ్ఞాతవాసంలో

శ్రీమతి ఎ. లక్ష్మి

లాగ, ఎక్కువగా చదువు లేకపోవటం, నాగరికతా లక్షణాలు వారి కుటుంబం వారిలో ఎవరికిన్నీ లేకపోవటం. ఒకఆడ ఒకమగ మాట్లాడితే ఏదో తప్పు, అపరాధం చేసినట్లు బాధపడే వాతావరణంలో తీసికొనిరాబడ్డ చిన్నపిల్ల అవడంచేతనే. కాని మనసు మాత్రం మంచిది. ఈ విపరీత లక్షణాలన్నీ రఘు నిమిషంలో గ్రహించి, కొత్త పెండ్లాంకదా, కొంచెం ఉడికిలింతామనే ఉద్దేశంతో "ఏం అనూ, అలా బయటికి షికారు పోయొద్దామా" అంటూ వెంటనే లేచి అనూతో కలిసి బయటికి చక్కాపోయాడు. కాని అనూ గ్రహించింది, ఆమె రఘు భార్య అయివుంటుంది అని. ఈ చర్య విపరీతంగా కనిపించింది లక్ష్మికి. భార్య యిక్కడుండగా, పరాయిస్త్రీతో బయటకు నడచివెళ్ళిన తనమగనిమీద పట్టలేనంత ఆగ్రహం వచ్చేసింది. రాత్రి రఘు యింటికి వచ్చెంతర్వాత కొంచెం సూటి విసిరింపులు, యిష్టంలేని మాటలు, విడివిడి పడకలు సాగాయి. మా తమ్ముడు తక్కువవాడా? కానీ ఈ ముచ్చట ఎన్నాళ్ళో చూద్దాం, అని ఏమీ తెలియనట్లుగా పూరుకున్నాను. నేను మా తమ్ముడితో "ఏమిరా, నువుచెప్పరా! నీకు అనూకు వున్న సంబంధంగాని, అనుబంధంగాని లక్ష్మితో, అంటే అలా గాదురా! లక్ష్మి తన తప్పు తానే తెలిసికోవాలి, తొందరపడి ఎవరినీ అనుమానించరాదు. మగవాళ్ళు ఆడవాళ్ళు మాట్లాడినంత మాత్రంచేత, కలిసి తిరిగినంత మాత్రంచేత అనుమానించినట్లయితే, తన్నుతానవమానం చేసుకున్నట్లేను, తనుమాత్రం స్త్రీ గాదా? పరాయి స్త్రీలందరూ పతితలున్నూ తను మాత్రం పతివ్రతానా? తనవూరునుంచి [illegible] యని, తనకు తెలిసిన మగవాళ్ళు మాట్లాడుతూ ఉండనురో. అంతమాత్రంచేత నేను లక్ష్మిని అనుమానించినట్లయితే, అదిఎంతఅవమానంగాదా. ఊరుకో, తొందరపడకు, బండి దారికి వస్తుంది నెమ్మదిగా" అని నన్ను నోట మాటలేకుండా చేశాడు. అలా రెండు మూడు రోజులయింతర్వాత కాలేజీ ట్రాములో రఘు లేనపుడు లక్ష్మి అనూరాధలు కలుసుకోవడం, ఒంటరిగా మాటల్లోకి దిగడం, ఒకరిభావాలొకరు అర్థంచేసికోవటం, అనుమానాలు తొలగి పోవటం, హృదయాలు తేలికపడటం, అరుణకాంతులు ముఖంమీద వుదయించటం, సన్నిహితులుగావటం జరిగింది. రఘు యింటికి వచ్చి పరిస్థితులన్ని తారుమారయినా యని గ్రహించటానికి ఎంతోసెపు పటలేదు.

కాలేజిలోగూడా రఘూ, అనూలు చనువుగావుండేవారేనని చెప్పాలి. మనసులో మాలిన్యం లేదుగదా. కాలేజిలో ఏదైనా తెలియకపోయినా, పనివుంటేనన్నా, రఘు గదికివెళ్లి తెలుసుకుంటూ వుండడము; లేదా, మధ్యాహ్నంపూట ఎప్పుడైనా కాఫీ తెప్పించుకుంటూ వుండడము జరుగుతూవుండేవి. కాలేజి సెంక్షన్సులో మిగతావారందరితోబాటే తనూసరదాగా ఏదైనా పనులలో తోడ్పడి పనిచేయడం, చలాకీగా కబుర్లుచెప్పడం పరిపాటయి పోయింది. ఇలా కొంతకాలం జరిగింది. కాని ఇది మూడవ పంచవర్ష ప్రణాళికారోజులు గదా. ఇలా కలిసిమెలసి వుండటం ఇతరుల కంట్లో కారం కొట్టినట్లయింది. మిరియపు గంధం పెట్టుకున్నపుడు కళ్లలోంచి నీరు కారినట్లుగా కడవలతో కార్చడం మొదలెట్టారు. పెద్దలదగ్గర నుంచి చిన్నలవరకూ అని చెప్పొచ్చు; అసూయ ఆవేశించింది. చదువుకున్న, చదువు చెప్పుతున్న, చదువుకుంటున్న నాగరిక విద్యావంతులలోనే యిలా జుగుప్స, అసూయ, ఓర్వలేనితనం రేగాయంటే, పల్లెటూరి వాతావరణంలో పెరిగి, చదువు సంధ్యలు, నాగరికత తెలియని మా మరదలు పిల్ల ప్రవర్తన మీద [illegible] కొంచెం అనుమానపడిందంటే, అది ఆమెతప్పా? తనమీద అసూయ, [illegible] తెలుసు. కాని [illegible] అని [illegible] వుండడమయింది.

[illegible] మంచిగా [illegible] అనుమానాయంటే వాడికి పిచ్చిఅనో. మాటలు రావనో- మాట్లాడడం తెలియనివాడని [illegible] ఎందుకనో, ఏదో మార్గాన లేనిపి తప్పించి, కల్పించి వార్త సిద్ధిగాక లాగిగాని వదలిపెట్టరు. అలాగే రఘూకి, అనూకి సంబంధం కల్పడం మొదలెట్టినట్లుగా వదంతులు బయలుదేరాయి. "రఘూ మాష్టారుకి, అనూరాధకి ఇంతచనువు, సన్నిహితసంబంధం ఏమిటి? ఏదో వుండకపోతే, అంతచనువుగా మాట్లాడుకుంటారా?" అని. కాని వారికేం తెలుసు వీరిద్దరిమధ్య నున్న అనురాగం, అనుబంధమున్నూ, రఘువివాహితుడు, అనూ చిన్నప్పట్నుంచి ఎంతో చనువుగా, చెల్లెలిగా యింట్లో తిరుగుతూన్న పొరుగుపిల్ల. అభమూ, శుభమూ తెలియని వీరిమీద ఈ అపవాదులు మోపడం జరుగుతోందని తెలిసింది వీరిద్దరికి. అంతే! పిడుగుపడ్డట్టుగా మ్రాన్పడిపోయారు. విద్యావంతులై, వివేక విచక్షణ

గల్గిన నాగరికులే ఈరీతిగా ప్రవర్తిస్తూంటే, అన్న చెల్లెళ్ళమధ్య, తండ్రికూతుళ్ళమధ్యగూడా వదంతులు వేయరనటానికి ఆస్కారమెక్కడుంది? ఆధారంలేని అపవాదుతో నిష్కల్మషహృదయులైన అనూ, రఘూ విడిపోతారా? అసూయాపరుల కళ్ళల్లో వాళ్ళు విడిపోవడం కనబడవచ్చును, కాని వీరిరువురి హృదయాంతరాల్లో మాత్రం విడిపోవటం అనేది పగలు చుక్కలు పొడవడమే.

సోదరీమణులకు విజ్ఞప్తి :—

ఇంతవరకు మన తెలుగుసీమలోని కవయిత్రీమణులెందరో గ్రంథకర్త్రీమణులయి, సాహిత్యసేవ చేశారు. అలాటివారెన్నో గద్యపద్యకావ్యములను తమకీర్తిపతాకలుగా వెలువరించారు. వాటికి అంతగా ప్రచారం లేనికారణంచేత— వాటిని తెలుగుప్రజలు పూర్తిగా విస్మరించారు. ఇప్పటికయినా, అట్టి కావ్యనిర్మాతలను గూర్చి "ఆంధ్రమహిళ"లో కృతజ్ఞతాపూర్వకంగా ప్రకటించాలని సంకల్పించాము.

ఆంధ్ర వనితాలోకం తమకు తెలియనంతవరకు అట్టివారి చరిత్రలను సంగ్రహంగా తెలుపుతూ, వారి కావ్యాలుకూడా పంపితే, "మహిళలో" నిష్పాక్షికంగా వాటినిగూర్చి సమగ్రంగా సమీక్షలు వెలువరించాలని ఉద్దేశించాము. మా ఉద్దేశానికి తగినదోహదం చేకూర్చి సఫలంచేసేభారం తెలుగు రమణీమతల్లులు వహించగలరని అభ్యర్థిస్తున్నాము.

గౌరవకార్యదర్శిని,
"ఆంధ్ర మహిళ"

ANDHRA MAHILA — Regd. No. 7448

FORM IV
[Rule 8]

(As Prescribed in the Registration of Newspapers (Central) Rules, 1956.)

Statement about ownership and other particulars of 'Andhra Mahila'

1. Place of Publication	...	Mylapore, Madras.
2. Periodicity of its publication	...	Monthly.
3. Printer's Name	...	T. G. Hymavathy,
Nationality	...	Hindu,
Address	...	Andhra Mahila Sabha, Mylapore, Madras-4.
4. Publisher's Name	...	T. G. Hymavathy,
Nationality	...	Hindu,
Address	...	Andhra Mahila Sabha, Mylapore, Madras-4.
5. Editor's Name	...	T. G. Hymavathy,
Nationality	...	Hindu,
Address	...	Andhra Mahila Sabha, Mylapore, Madras-4.
6. Name and addresses of individuals who own the newspaper and partners or shareholders holding more than one per cent of the total capital		"Andhra Mahila" journal is owned, printed and published by Andhra Mahila Sabha, which is a social service organisation, registered under Act XXI of 1860 No individual has any financial interest in the publication.

I, T. G. Hymavathy, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

(T. G. Hymavathy)
Signature of publisher

Date 28-2-'62

ఆశలురేపిన

కుంకుమ భరిణె

★

శ్రీమతి
ఇసుకపల్లి లక్ష్మీసావిత్రి

వాకిట్లో కారు ఆగింది. జడ వేసుకుంటున్న కమల ఆత్రంగా వాకిట్లోకి వచ్చింది. అటు ఇటూ చూసింది. ఇరుగు పొరుగు వాళ్ళెవరు కనుపించలేదు. తేలికగా నడుచుకుంటూ గేటుదాకా వచ్చింది.

'రండి వనజమ్మగారూ' అంటూ పిలిచింది.

కారులోనుంచి నలుగురైదుగురు పేరంటాళ్ళు దిగారు. వాళ్ళతో కలిసి ఇంట్లోకి పోతోంది. పక్కింటి పార్వతమ్మ అప్పుడే బయటనుంచి నీళ్లు తెస్తోంది. ఒకళ్ళ నొకళ్ళు చూసుకున్నా, ఏమీ మాట్లాడుకోకుండా లోపలకు వెళ్ళిపోయారు.

వచ్చిన పేరంటాళ్లు సారె పెట్టి వెళ్ళిపోయారు. కమల వస్తువులన్నింటినీ పరికాయించి చూసింది. పసుపు, కుంకుమ కుంకుడుకాయలు, సారె, ... వెండికుంకుమభరిణె; కమల కళ్లు మెరిసిపోతున్నాయి. తన కళ్ళను తానే నమ్మలేకపోయింది. తన స్నేహితులు చాలాగొప్పఇంటివాళ్లు, ఆయనకు పెద్ద వుద్యోగం; ఎప్పుడు కారులో తిరుగుతారు, వాళ్ళు తమయింటికి కారులో రావటం తనకు గర్వకారణం. ఇరుగు పొరుగు వాళ్ళకు ఈర్ష్యాహేతువు గూడాను.

"మీకేమమ్మా.... పెద్దపెద్ద ఉద్యోగస్తులతో పరిచయం అని తెలిసినవాళ్ళు బహిరంగంగా అభిప్రాయాలు వెల్లడించిన సందర్భాలుకూడా ఉన్నాయి. కమల ఆనందంతో పొంగిపోతుంది.

ఏదో దురదృష్టంకొద్దీ చిన్న ఉద్యోగంచేసే భర్తను పొందటంవలన పేదవాళ్ళమధ్య ఉండవలసి వచ్చింది. గాని, తనస్నేహితురాళ్ళంతా పెద్ద ఇళ్ళల్లోకే వెళ్ళారు. తను ఉంటున్న పేటలో ఎవరింటిముందు కారువచ్చి ఆగలేదు. తనింటికి వచ్చింది. తను వకసారి కారుఎక్కింది. డ్రైవరు నమస్కరించాడు గూడా ఒకసారి. కమలకు ఇవన్నీ గర్వకారణాలు. తాహతు ఉన్నప్పుడు గర్వపడినా తప్పులేదు. దమ్మిడీకి పనికిరానివాళ్లు గర్వంగా మాట్లాడితే వళ్లుమంట. ఈ మాట ఒకటి రెండుసార్లు అన్నదిగూడా. "ఏం చూసుకుని ఆ మిడిసిపాటు?" అని, పార్వతమ్మగారు సమాధానం చెపుదామని ముందుకు సాగినా తమాయించుకుంది. కమల తన మాటలో ఉన్న సత్యమే పార్వతమ్మగారి నోరు మూయించింది అనుకుంది.

అవన్నీ వకయెత్తు. ఇదొక ఎత్తు. వెండికుంకుమ భరిణెలు సారెలో పంచటం తను వినిఎరుగదు. కారులో వచ్చి తనకి ఇచ్చి వెళ్ళారు. బహుశా అందరికీ ఇలా వెండివి ఇచ్చి ఉండరు. అందరికీ లక్కపిడతలు ఇచ్చి, ఏదో కొద్దిమంది ముఖ్యులకుమాత్రం, ఇలా ఇచ్చి ఉంటారు. అయినా తన తాహతుకు భర్త ఉద్యోగం చిన్నది అయిందిగాని వెండిభరిణె ఇవ్వటం సమంజసం గూడా అనుకుంది కమల. పసుపు కుంకుమ అలమారలో సర్దింది. వెండి కుంకుమభరిణె పట్టుకోగానే తనలో విద్యుత్తు ప్రవహించినట్లుంది. ఆ మెరుపు.... ఆ నిగనిగ.... అద్దంముందు నిలబడి అందులోని కుంకుం ముఖాన దిద్దుకుంది. ఆభరిణెతో నిలబడితే ఎంతఠీవిగా ఉంది తను.

కమల ఆభరిణె అలమారలో పెట్టలేకపోయింది.

మెల్లిగా పార్వతమ్మ దగ్గరకువెళ్లి 'పిన్నిగారూ....' అంటూ పిలిచింది. పార్వతమ్మ పొయ్యివెలిగిస్తున్నది అల్లా అనుకుంటూ విసనకర్రతోసహా వాకిట్లోకి వచ్చింది.

'ఏమమ్మా కమలా.... '

'ఏంలేదు పిన్నిగారూ.... బొట్టుపెట్టించుకుని పోదురు గాని !

'ఏమన్నా పేరంటమా కమలా మీఇంట్లో....' అని, 'చెయ్యికడుక్కుని వస్తానుండు....' అంటూ పార్వతమ్మ లోపలకు పోయివచ్చింది.

కమలకు ఆనాలుగుక్షణాలు నాలుగు యుగాల్లాగా అనిపించింది. పార్వతమ్మ రాగానే కుంకుమపెట్టి 'బరిణె బావుందా పిన్నీ....' అంది.

'బావుందిగాని.... ఏమిటి పేరంటమా....' అని అడిగింది పార్వతమ్మ.

'పేరంటం ఏమికాదు పిన్నిగారూ, ... ఇందాక మా స్నేహితులువచ్చి సారెపెట్టిపోయారు.... మీకు చూపిద్దామని....' రండి.

పార్వతమ్మ ముక్కుమీద వేలేసుకుంది. ఆబరిణె తీసుకుని పరిశీలనగా చూస్తూ. 'ఇందాక కారులోవచ్చిన వారేనా....' అంది.

'అవునుపిన్నిగారూ ....' కమల ఆమాటలు అంటూ బరిణెవంక కన్నార్పకుండా చూసింది.

'వెండిబరిణె ....' అంది పార్వతమ్మ ఇంకా తెల్లబోతూ. –

'వాళ్ళాప్రేమ అలాంటిది....' అందికమల.

'అవునవును.... మీఇంటికి చాలాసార్లు రావటం చూశాను.

'ఎప్పుడూ వస్తూవేఉంటారు.... అసలా దేవా చిన్నప్పటినుంచి కలిసి చదుకున్నవాళ్ళం....' అందికమల.

'అలాగా.... మళ్ళావస్తానువ్వు కమలా.... గిన్నె కారిపోతుంది. అక్కడ ఇన్నినీళ్ళున్నా పెట్టివస్తాను....' అంది పార్వతమ్మ.

'పని చూసుకోండి పిన్నిగారూ.... నాకూ బోలెడంత పని ఉంది' అంది కమల. నిజానికి ఇంట్లో పనేమీలేదు. ఇంట్లోకి వెళ్ళింది. బరిణె అలమారలోపెట్టింది. వాకిట్లోకి వచ్చింది. దొడ్లోకి వెళ్ళింది. వసారాగదిలో కూర్చుంది. మనస్సు తను వెళ్ళి బరిణె సంగతులా మెదులుతోంది. సుబ్బమ్మగారింటికీ, వెంకాయమ్మగారింటికీ పోయి ఈసంగతి చెప్పాలి. ఎట్లాచెప్పాలి? అదినమస్య. రిహార్సలు వేసుకుంది.

ఏం కమలా ఇలావచ్చావు?....' అని అడుగుతారు.

'ఎరుగున్నవాళ్ళువచ్చి ఇప్పుడేవెళ్ళారు.... కాసేపుండి చూసి ఇట్లావచ్చాను.' అనాలి తను.

'ఎరుగున్నవాళ్ళంటే ఎవరు?...' అని అడుగుతారు.

'అదేకారులో వస్తుంటారు....' అంటుంది తను.

'ఆహా....' అని ఊరుకుంటే తనే మళ్ళీకల్పించుకుని 'సారెపెట్టిపోవటానికని వచ్చారు.' అని చెప్పాలి.

'ఏంపెట్టారేమిటి....?' అని వాళ్ళుఅడిగితే కుంకుమ బరిణె సంగతి చెప్పవచ్చు.

"వాళ్ళు సారెసంగతి అడక్కపోతే....?"

మళ్ళా సమస్య.

'సారెఅంటే ఏమీలేదు.... పసుపు, కుంకుమా.... ఒక వెండికుంకుమబరిణె....' అని తను అనాలి.

'ఏదీ.... తెచ్చావా....?' అని అడుగుతారు.

'అలమారలో పెట్టివచ్చాను..... మాఇంటికివచ్చి చాలారోజులయింది..... ఒకసారి రండి. బరిణె చూసి పోదురుగాని....' అనచ్చు.... అనుకుంది కమల. తన రిహార్సలు బాగానే పనిచేసింది. పొద్దుగూకేలోపునే ఆ పేటలోని ముత్తైదువులంతా వచ్చి ఆబరిణెను, కమల చిన్న గొప్ప స్నేహితురాళ్ళను యథాశక్తి పొగిడారు. కమలఆ పొగడ్తలన్నిటినీ నిర్లిప్తంగా అందుకుంది.

అంతా వెళ్ళిపోగానే, ఇంట్లో దీపంపెలిగించి, కుంకుమ రాసెయ్యటానికి బొట్టుపెట్టుకోసం వెతుకుతోంది. ఎక్కడా కనబడలేదు. ఏదన్నా రాగిరేకు దొరుకుతుందేమో నని వాకిట్లోకి వచ్చింది. వాకిట్లోకి రాగానే కారుగూడా వచ్చిఆగింది. కమల కారులోకి చూసింది. అందులో ఎవరూ లేరు. డ్రైవరు మెల్లిగా దిగివచ్చి నమస్కరించాడు.

'అమ్మగారు రాలేదేం....?' అని అడిగింది కమల.

'ఇంట్లో ఉన్నారండీ.. ఇందాక మీఇంటికి వచ్చినప్పుడు మంచి కుంకుమబరిణె మరిచిపోయి వచ్చారట! తీసుకుని రమ్మన్నారండి....' కమల ఆశ్చర్యంలో నేల గిరగిరా తిరిగిపోయినట్లయింది. డ్రైవరువంక చూసింది. అతను ఆ మాటలు విన్నాడేమోనని. ఎవరూ లేరు. గుండె తరుక్కుపోయి మనసులో బాధగా కొట్టుకుంటోంది. నోట మాటరాలేదు. గబగబా లోపలికిపోయి బరిణెను గొంతులోదాకా తీసుకువచ్చి అతనిచేతికి ఇచ్చేసింది. డ్రైవరు మళ్ళీ నమస్కరించి కారులో వెళ్ళిపోయాడు.

కమల ఇంట్లోకి పోతుంటే ఎదురింటివాళ్ళు వాకిట్లోకి వచ్చి లాంతరు వెలిగించి తగిలించటం చూసింది. కమల గబగబపడకకిపోయింది.


'కారు మళ్ళీ వచ్చినట్లుంది....' అంది పార్వతమ్మ.

'అవును....' అంటూ సంభాషణ పెరక్కుండా ఒక్కదూకులో ఇంట్లోకి వెళ్ళి బరిణె పెట్టిన అలమార వంక చూస్తూ కుప్పగా కూలిపోయింది.

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము

1893 నుంచి లక్షలాది ప్రజలు అమృతాంజనం వాడి, ఎంత అమోఘమైన శక్తి కలదో తెలుసుకుంటున్నారు. అమృతాంజనంలో వాడే ఔషధాలన్నీ అతి శీఘ్రంగా బాధను పశమింప చేయుటయేగాక చాలా హాయిని కూడా కలిగిస్తాయి. హాని కలిగించే పదార్థాలేమీ లేవు కూడా. దగ్గు, జలుబు మొదలైనవి కూడా శీఘ్రంగా ఉపశమిస్తవి. అమృతాంజనం దగ్గర ఉంటే మీ రెటువంటి బాధనైనా జయించవచ్చు!



అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు-4
బొంబాయి-1,
కలకత్తా-7

AL-87-1 TELUGU

సాహిత్యవీధులలో :

రవీంద్రుని 'చిత్ర'

రచన: శ్రీమతి సత్యవతి, యమ్. ఏ.,

రవీంద్రులు తమ రచనలలో కొన్నిటికి ఇతివృత్తాన్ని పురాణములనుండి గ్రహించారు. అయినప్పటికీ గాథలను తమ ఆశయాలకి, అభిరుచులకి అనుగుణంగా మలచుకున్నారు. వస్తువు ఒకటే అయినా, దానిని తీర్చిదిద్దటంలో, రచయిత యొక్క వ్యక్తిత్వం తన ప్రభావాన్ని చూపుతుంది. కావ్యగతపాత్రలు మహాశిల్పి అయిన రచయితచేతులలో జీవం పోసుకుంటాయి. సన్నివేశకల్పనలయందు, పాత్రల మనోవృత్తి వివరణల యందు రచయిత విశిష్టత మనకు గోచరిస్తుంది. సమర్థుడయిన రచయితచేత పడిన ఇతివృత్తం, అది ప్రాచీనమైనదయినా క్రొత్తదనాన్ని సంతరించుకుంటుంది.

మహాభారతంలోని కథని గ్రహించి రవీంద్రులు "చిత్ర" నాటికను రచించారు. ప్రాచీన పాత్రలకు- పాత్రల మనోభావములకు [illegible] కవికల్పన- [illegible] "చిత్ర" ను పాఠకులకు అతిసన్నిహితం [illegible]. రవీంద్రుని రచనలను పరిశీలించిన [illegible] స్పష్టమవుతుంది. [illegible] అది స్థిరంగా వుండదు. [illegible] అటువంటి బంధాలను [illegible] చేస్తుంది. [illegible] శాశ్వతమైన [illegible] సంతృప్తిని ఇవ్వగలుగుతుంది. అటువంటి [illegible] కలిగినప్పుడే [illegible] అనుభవంలోనికి వస్తుంది. [illegible] రవీంద్రులు "చిత్ర" నాటికలో స్పష్టపరిచారు.

చిత్ర మణిపుర రాజకుమారి. తండ్రికి పుత్ర-సంతతి లేనందున, ఆమెనే పుత్రునిగా భావించి, రాజపుత్రోచిత విద్యలన్నిటిలో శిక్షణ ఇప్పిస్తాడు. ఆమె తాను ఒక స్త్రీనన్న విషయాన్నే విస్మరించి తండ్రికి రాజకార్యాలన్నిటిలో అండగా వుంటుంది. యుద్ధవిద్యలన్నిటిలోను సిద్ధహస్తురాలు. [illegible] అర్జునునితో [illegible] కలపాలనే కోరిక ఆమెలో బలవత్తరంగా వుంటుంది. ఒకరోజున పురుషవేషధారిణియై వేటకి వెళ్ళినప్పుడు అడవిలో అర్జునుడిని కలుసుకుంటుంది. అర్జునుడప్పుడు తీర్థయాత్రలు చేస్తున్నాడు. అర్జునుడిని చూడగానే ఆమెలోని స్త్రీత్వం మేలుకుంటుంది. [illegible] పురుషవేషానికి స్వస్తి చెప్పి, చేతులకి గాజులు [illegible] ధరిస్తుంది. [illegible] నిరాడంబరంగా అర్జునుని దగ్గరకు పోయి తనని స్వీకరించమని ప్రార్థిస్తుంది. బ్రహ్మచర్య వ్రతాన్ని [illegible] ఆమె కోరికను తిరస్కరిస్తాడు. [illegible] పురుషవ్యాపారాలని [illegible] సౌందర్యం ఆమెకు లేదు. ఆమె [illegible] కాని [illegible] మనసుకు [illegible] పొందం ఆమెకు. అర్జునుని ప్రేమ [illegible] అని తెలుసుకున్న [illegible] తల్లడిల్లిపోయింది. [illegible] ఆమె [illegible] మన్మథ [illegible] తెలిసిన ఆమె [illegible]. సంవత్సరంపాటు [illegible], ఒక్కరోజైనా [illegible], అద్భుత సౌందర్యాన్ని అనుగ్రహించ చేయమని ప్రార్థించింది. వారు ఒక సంవత్సరంపాటు అనుగూడ సౌందర్యాన్ని ప్రసాదించారు.

అర్జునుడు ఆమెను [illegible] చూచి మోహితుడౌతాడు. తనదికాని సౌందర్యాన్ని అర్జునుడు ఆరాధిస్తున్నాడు. [illegible] చిత్ర [illegible] ఆరాధనలవలన [illegible] సంతృప్తి [illegible]. అర్జునుడు తనలోని [illegible] గుర్తించలేదు. ఆమెని [illegible] కోరుకున్న [illegible] ఆమె [illegible] ను చేసింది. ఆమెలోని [illegible] అర్జునుడికి అవగతం కాలేదు. తనని అర్పించనిది, ఆమెది అయిన దేహం వుందని గ్రహించిన అర్జునుడికి తన ప్రేమ సంపూర్ణమైనది కాదనిపిస్తుంది. [illegible] సమగ్రమయినప్పుడే అతనిదాహాలన్నీ అంతా [illegible] అర్పించటంలో వినియోగించడంవలన ఆతనికి కొద్ది కాలమే సంతృప్తి లభించింది. తిరిగి ఈమొదటి జీవి

తానికై అతనిమనస్సు ఆరాటపడసాగింది. ఇదేసమయంలో మణిపురరాజకుమారి చిత్ర పరాక్రమమును గూర్చి పరిపాలనా దక్షతనుగూర్చి గ్రామీణులద్వారా వింటాడు. మహోన్నతమైన ఆమెవ్యక్తిత్వం ఆతని హృదయంలో గౌరవప్రదమైన స్థానాన్ని ఏర్పరచుకుంటుంది. ఈవిషయం గ్రహించిన చిత్ర రాజకుమారి తనలా సౌందర్యవతికాదని హెచ్చరిస్తుంది.

కాలచక్రం గిఱ్ఱున తిరిగింది. సంవత్సరం పూర్తయింది. వరంవల్ల పొందిన సౌందర్యం ఆమెనుంచి వేరయింది. చిత్ర తనని రాజకుమారి చిత్రగా, ఆతని జీవన బాధ్యతలలో పాలుపంచుకొనే యిల్లాలుగా, ఆతనికి కలుగబోయే సంతానానికి తల్లిగా అర్జునునికి అర్పించుకుంటుంది. తన స్త్రీహృదయాన్ని సగర్వంగా కానుక క్రింద ఇస్తుందతనికి. ఆమెను భార్యగా పొందడంవలన తాను ధన్యుడయినట్లుగా భావిస్తాడర్జునుడు.

ఇదీ "చిత్ర" నాటికలోని కథాభాగము. శారీరక సౌందర్యం స్త్రీపురుషులను సన్నిహితులనుగా చేయుటకు కొంతవరకు కారణం కావచ్చు, కాని అంతా అదేమాత్రం కాదు. మానసికమైన ఔన్నత్యం వారిరువురిమధ్యగల సంబంధాన్ని దృఢతరం చేస్తుంది. ఇటువంటి ప్రణయతత్వాన్ని ప్రతిపాదించడమే ఈ నాటిక ముఖ్యోద్దేశ్యంగా తోస్తుంది. కాళిదాసుశాకుంతలమును గురించి ప్రస్తావిస్తూ గురుదేవులే ఒకచోట అన్నారు. ప్రప్రథమమున శకుంతల దుష్యంతులమధ్య ఏర్పడిన అనురాగము బాహ్యాకర్షణలపై ఆధారపడినది. తరువాత వియోగాగ్నిచే తప్తమయిన వారిప్రేమ కలంక రహితము, మహోజ్జ్వలము అయినది. శారీరకమైన లాలసత- వ్యామోహము వీటినుంచి దూరమైన వారి ప్రేమ ఉన్నతస్థాయిని అందుకుంది. ఈభేదమును సూచించుటకే కాళిదాస మహాకవి శకుంతలా దుష్యంతుల పునస్సమాగమము దేవభూమిలో- మారీచముని యాశ్రమప్రదేశములో కావించినాడు. దుష్యంతుడు శకుంతలను ప్రియురాలినిగా గాక తన అర్ధాంగిగా, తన కుమారుడు భరతుని తల్లిగా పరిగ్రహిస్తాడు. ఆమె అతని సహధర్మచారిణి. కాళిదాసుని ఉదాత్తమైన ఈ ప్రణయతత్వాన్నే "చిత్ర" నాటికలో ప్రతిపాదించారు రవీంద్రులు,

స్త్రీని స్త్రీగా చిత్రిస్తారాయన. స్త్రీ సహజమైన స్వభావాన్ని పోషించడంలో ఆయన బహుజాగరూకత వహిస్తారు. స్త్రీని ఏకోణమునుంచి చూచినా, ఆమె స్వభావమును అతిసహజంగా చిత్రించడంలో ఆయన సిద్ధహస్తులు- అందుకనే వారి పాత్రలు మనకు అంత సన్నిహితంగా వుంటాయి. బాణుని కాదంబరిలో "చిత్రరేఖ" చంద్రాపీడునివద్ద తాంబూల కరండవాహినిగా వుంటుంది. ఆమె రాజకుమార్తె; అపురూప సౌందర్యవతి; సమస్త శాస్త్రములందు ప్రవీణురాలు. అయినా ఆమెలో హృదయాన్ని చూడలేం మనము. బాణుడామెను కాదంబరీ చంద్రాపీడులమధ్య వార్తావాహినిగా మాత్రం ఉపయోగించుకున్నాడు. కాదంబరీ మహాశ్వేతల విషయంలో చూపిన శ్రద్ధలో నూరోవంతయినా చిత్రరేఖ విషయమై చూపలేదు బాణుడు. ఆమె తనవిధులన్నీ యాంత్రికంగా చేస్తుంది. స్త్రీ సహజమైన కోరికలు- వాటిని పొందడానికి తహతహ- అలా పొందడం సాధ్యం కానప్పుడేర్పడే నిరాశ, మానసిక సంఘర్షణ- ఇవేవీ ఆమెలో మనం చూడలేము, ఈ విధంగా ఆమెలోని స్త్రీత్వాన్నే విస్మరించి పాత్రపోషణ చేయడంలో బాణుడు ఆమెకి అన్యాయమే చేశాడంటారు గురుదేవులు. ఇదే అభిప్రాయాన్ని చిత్రనాటకంలో వ్యక్తంచేశారు. ఒక స్త్రీ, స్త్రీగా నుండి అనురాగంతో, లాలింపుతో పురుషుడిని పెనవేసుకున్నప్పుడే ఆమెకి నిజమైన ఆనందం అందుబాటులో వుంటుంది. వేదాధ్యయనం చేయడంవలన, శాస్త్రపఠనం చెయ్యడంవలన అది లభించదు అంటుంది చిత్ర.

'కావ్యేషు నాటకం రమ్యం' అంటారు. నాటకానికి రామణీయకతను ఆపాదించే వివిధరంగాలు సమ్యక్పరిపుష్టి చెందాయి ఈ నాటికలో. పాఠకుల లేక ప్రేక్షకుల హృదయాలను ఆకట్టుకొనే సంభాషణ నాటకానికి ఆయువుపట్టు. భావవ్యక్తీకరణ, దానికనువగు సజీవభాష. ఇవి నాటికకు ఒక ప్రత్యేకతను ఆపాదించాయి. అందుకనే రవీంద్రుని రూపకములలో ఉత్తమోత్తమమైనదిగా పరిగణింపబడుతూవుంది "చిత్ర."

"శాంతి సామరస్యాలనే అంతిమ లక్ష్యాన్ని ఎన్నడూ విస్మరించరాదు.
హృదయాన్ని, మనస్సును ద్వేషంతో, భయంతో కలుషం కానీయరాదు" "శ్రీనెహ్రూ"

"మాతృ హృదయం"

శ్రీ పాలగిరి వేణూజయదేవ్. బి. కాం.,

ఆకుపచ్చని చీరకట్టి చింతపూలరవిక దొడిగి. ఎర్రశంగేడు కొప్పులో ముడిచి, చద్దిగంప నెత్తినెట్టుకొని. కుడిచేతిలో మజ్జిగముంత పట్టుకొని "లచ్చుము" వయ్యారంగా వస్తూంటే పండిన ధాన్యలక్ష్మి అసూయగా నవ్వింది. అక్కిరాజు బీడుభూముల్లో విరగబూసిన గుమ్మడిపూలు గుసగుస లాడాయి. జొన్నకంకుల్లో కూర్చొని గింజలుతింటూ పాలపిట్టలు కిచకిచ మని పలకరించాయి.

కాలిదారికడ్డంగా సాగిన అలసంద, పెసర తీగలు తనకాళ్ళకు బంధమేస్తున్నా తప్పించుకొని అతిమెలకువతో నడుస్తూంది. వేసవికాలం కాబట్టి ఎండలు బాగా కాస్తున్నాయి. చెమటపట్టినముఖంతో నసనసలాడుతూ, వడి వడిగా అడుగులేస్తోంది లచ్చుము. సరంగా దాని పదనాయకి లచ్చుము. జొన్నచేనికాడ పంటకు కాపలా వుంటూ, పిట్టలదోలటానికోసం కాచుకొని, లచ్చుము ఎంత సేపటికీ రాకపోయేసరికి కానుగచెట్టుక్రింద కూర్చొని, చల్లగవీచే గాలికి మగతనిద్రలోవున్న వెంకటస్వామి. కిటియాలచప్పుడుకు కళ్ళుతెరిచాడు.

"ఎంటే! పొద్దుపోలా: కడుపులో పేగులు పెరుకుతూంటే! అలిసమెందుకయ్యిందాది?" అంటూ వెంకటస్వామి లేచి దిగుడుబావికెళ్ళి కాళ్ళుచేతులు తడుపుకొని చెట్టుక్రిందికి వచ్చాడు,

"ఏం లేదుమావా! సంటిదానికి జొరంఎక్కువయిందాది. సేయిసూపిత్తామంటే, మంగలిమల్లిగాడు వూళ్లో లేడు. పొయ్యికాటికెళ్లి కూడువుడకేసేసరికి పొద్దుపోయింది. సెనిగిత్తనాల వూరమిండి (పచ్చడి) పుల్లమజ్జిగి ఎత్తకొచ్చా!" అంటూ లచ్చుము గంపలోనుంచి జొన్నన్నము, వూరిమిండి, యిస్తరాకులో పెట్టింది.

"ఏటే! రామిరెడ్డి బామ్మరిది సేలబిర్రు గెట్టిగడటనే! సంటిదాన్ని ఓపాలి సూపిస్తే పోలా!" అన్నాడు, బుగమీసాలకంటుకున్న జొన్నమెతుకును ఎడమచేత్తో తీసేసుకొంటూ వెంకటస్వామి.

"రామిరెడ్డి బావమరిది" అంటూనే లచ్చుము ఒక్కసారిగా వులిక్కిపడింది. కారణం లేకపోలేదు.

లచ్చుము వారంక్రిందట వెంకటస్వామికి బువ్వపెట్టి యింటికొస్తా వుంది. శివాయగుంటదగ్గర ఒంటిగా వస్తూంటే, దారిలోవున్న రామిరెడ్డి చెరుకుతోటలోంచి చెరుకు కోసుకొందామనిపించింది లచ్చుముకు. కల్ల తీసుకొని లోనికెళ్ళింది. చెరుకుగడను ఫెళ ఫెళ మని విరిచింది.

"ఎవరాడ" అంటూ చెరుకుతోటలో ఓ మూలనుంచి వినపడింది.

"నేను మావా! లచ్చుముని" అంటూ బయటకెట్టింది లచ్చుము. గెడనువిరిచి నోట్లోపెట్టుకోబోయింది లచ్చుము. వెనకనే అలికిడి అయ్యింది. తిరిగిచూచింది: ఎదురుగా నిలిచింది రామిరెడ్డికాదు. రామిరెడ్డి బావమరిది బాలిరెడ్డి. గొంతు బిగుసుకొని పోయింది. బుగ్గలు ఎరుపెక్కినాయి సిగ్గుతో. భయంగా నిల్చిపోయింది విగ్రహంలా లచ్చుము. అతనింకా ఎదురుగా వున్నాడు. ఓరకన్నులతో చూచింది. తనవైపే చూస్తున్నాడతడు. మరింతగట్టిగా గుండెలు కొట్టుకొన్నాయి. ఇద్దరిమధ్య రెండునిముషాలు గడిచాయి.

అతడు కదిలాడు ముందుకు.

ఆమె వెనక్కేసింది ఓ అడుగు.

బాలిరెడ్డి రెండడుగులతో లచ్చుమదగ్గరకొచ్చాడు. లచ్చుము గడగడమని వణుకుతోంది. లచ్చుము ముఖంలోకి ముఖంపెట్టి చిరునవ్వు నవ్వాడు. ప్రక్కకి జరిగి రెండుగెడలు విరిచి ముక్కలుచేసి లచ్చుముచేతిలో పెట్టాడు.

సిగ్గుతో అందుకొని చుట్టుప్రక్కలచూచి, కల్లదాటి, బాటలోకి పడింది ఆత్రంగా లచ్చుము.

ఒంటిచింతమానుకాడ వెనక్కి తిరిగి చూచింది లచ్చుము. బాలిరెడ్డి కల్ల కాసుకొని తనవైపే చూస్తూ నవ్వుతున్నాడని గ్రహించిన లచ్చుముకు. అడుగులు తొందరగా యేసింది యింటికి జేరుకోవాలని. లచ్చుము ఆరాత్రి పక్కమీద పడుకొందేగాని మనసంతా కలతతో నిండింది. "బాలిరెడ్డి ఎంతబావున్నాడు? అతని చిరునవ్వులో ఎంతఎలుగుంది?" అనుకొంటూ ఆరాత్రంతా గడిపిందిలచ్చుము. మొట్టమొదటసారిగా తనఅదృష్టాన్ని నిందించింది, కారణం తనకు పెళ్ళిఅయిందని. బాలిరెడ్డికి కాలేదని.

"ఏంటసే! ఆలోసెనలో పడుండావు" అంటూ వెంకటస్వామి "మజ్జిగిపోయ" మని సైగచేశాడు.

ఆలోచనలోంచి బైటపడింది.

"ఏం మావా! రామిరెడ్డి బామ్మరిది వైద్యగంలో గెట్టోడా!" అంటూ ముంతలోంచి మజ్జిగను యిస్తరాకులో పోసింది లచ్చుము.

మసూరికొచ్చి ఓ నెలకాలేదు సుమావూ! మొన్న మాదిగరాముడి గుంటోనికి పులుగుసెరికితే రామిరెడ్డి బామ్మరిది వోమంతరం వేసి, మందుసీల్లు పోశిందాడు. ఆరాతిరి కల్లల్లో కలికమేసిందోడు. వాని పానాలు పోగేసిందాడు. మంచిగెట్టేడో మంతరాలు, యంతరాలు వత్తాయంట." అంటూ వెంకటస్వామి ముంతలోని మిగిలిన మజ్జిగని నోట్లోకి పోసుకొన్నాడు. బదులుచెప్పకుండా, ఎంగిలాకుపారేసి, గంపలో ముంతలు సర్దుకొంది లచ్చుము.

"రావటాలకు వస్తాపా!" అంటూ వెంకటస్వామి వడిసెలరాయిని చేతిలోకి తీసుకొని పొలంలోకి దూరాడు.

గంపనెత్తుకొని యింటికి బయలేరింది లచ్చుము. కవాయుగుంట్లో వస్తూంటే. రామిరెడ్డి చెరుకుతోట్లో అదే పనిగా, చెరుకుగడ తిందామనిపించింది: కల్లపంటు వెళ్ళింది. భయంతో వెనకడుగు వేసింది. దూరంగా జీవాలచప్పుడుకు బెదిరి వడివడిగా పురికింది లచ్చుము.

లచ్చుము కలవారి కోడలు కాకపోయినా ఏడుకు ఇరారుగా ఏడుపుట్లు గింజలొచ్చే యింటివారికి కోడలయింది, వెంకటస్వామికీ లచ్చుముకు వయస్సులో చాలా తేడా వున్నా, అన్యోన్యంగా, ఆనందంగా గడిచిపోతూంది వారిదాంపత్యం. లచ్చుముకు స్వయాన మేనత్తకొడుకు వెంకటస్వామి. వయస్సు ముప్ఫయి దు వున్నప్పుడు, పదునాల్గేళ్ళ లచ్చుముతో పెళ్ళయింది. పెళ్ళయి నాల్గేళ్ళు నిండింది. ప్రతిఫలంగా మూడేళ్ళ కూతురు వుంది. ఇంట్లో పెద్దదిక్కుకూడ లేదు. ఇంత వరకు వంశప్రతిష్ఠ. వంశగౌరవం ఎవరితోను నాశనం కాలేదు....; మరి.....

ఆరాత్రి వెంకటస్వామి పొలంనుండి యింటికొచ్చేటపుడు రామిరెడ్డి బామ్మరిది బాలిరెడ్డిని వెంటేసుకొని వచ్చాడు. అపుడే బావినుండి మంచినీళ్ళు తీసుకొస్తున్న లచ్చుముకి, యింటివసారాలో నులకమంచంమీద కూర్చొన్న బాలిరెడ్డిని, వెంకటస్వామిని చూస్తూనే, హృదయం దడ దడ లాడింది. ఓరకంటితో బాలిరెడ్డిని చూస్తూ లోనికి వెళ్ళిపోయింది.

"ఓసేవ్! సంటిదాన్ని యీడికెత్తకరా!" అంటూ వెంకటస్వామి పిలిచాడు. ఆపిలుపులో అధికారంవుంది. ఆ అధికారాన్నే మొట్ట మొదటసారిగా అసహ్యించుకొంది లచ్చుము. సంటిదాన్ని చంకలో వేసుకొని మంచంకాడికి తెచ్చింది.

"సూడు! బాలిరెడ్డీ!" అన్నాడు వెంకటస్వామి. బాలిరెడ్డిచేతుల్లోకి అందించింది సంటిదాన్ని. అందించేటపుడు బాలిరెడ్డి మళ్ళీ లచ్చుము కళ్ళల్లో చూసినవ్వాడు. బాలిరెడ్డి చేతివ్రేలికొనలు లచ్చుము ముంజేతికి తాకుతూనే లచ్చుము పులకరించింది.

సంటిదాన్ని చేయిచూచి లచ్చుము చేతిలోకి అందించాడు. ఇద్దరు నవ్వుకొన్నారు మునిపెదవులతో. సంటిదాన్ని లోనికెత్తుకొనిపోయింది లచ్చుము.

"భయపడొద్దు ఎంకటసామన్నా! మాతరలు వంపిస్తా! తేనెలో నూరించు! చాలు! నాసామిరంగా! చటుక్కున బాగపుతాది." అంటూ బాలిరెడ్డి హుషారుగా, చేబులోంచి బీడితీసి ముట్టించుకొన్నాడు.

"అల్లానే బాలిరెడ్డీ!" అన్నాడు వెంకటస్వామి. తనభర్తకు బీడీకూడ కాల్చేది రాదని ఎగసాటుపడింది వాకిలిపక్కగా నిల్చొని దొంగచాటుగా చూస్తోన్న లచ్చుము.

"నేనొత్తా! ఎంకటసామన్నా!" అంటూ మంచంమీదనుంచి లేయబోయాడు బాలిరెడ్డి.

"కూకో బాలిరెడ్డి! బువ్వమనింట్లోనే తినేసిపో!" అంటూ చేయితో బాలిరెడ్డిని మంచంమీద కూర్చొబెట్టి వెంకటస్వామి ఇంట్లోకి వచ్చాడు.

"ఏమేవ్! బాలిరెడ్డికి, నాకు బువ్వపెట్టు" అంటూ లచ్చుముతో చెప్పి. బాలిరెడ్డిని పిల్చుకొని యింట్లోకి తీసుకొచ్చాడు. బువ్వ తినేటపుడు బాలిరెడ్డి లచ్చుము వంటలను మెచ్చుకొని పొగిడాడు. మురిసిపోయింది లచ్చుము వడ్డించేటపుడు.

"ఆదోరకంగా" చూచేవాడు లచ్చుమువైపు బాలిరెడ్డి. బదులుగా—

"అదేరకంగా" చూచేది లచ్చుము బాలిరెడ్డివైపు. బాహ్య ప్రపంచంతో సంబంధం లేనట్లు తింటున్నాడు వెంకటసామి పరధ్యానంగా.

బావమరిది బాలిరెడ్డికి, తనకూతుర్నిచ్చి, అతడిని యింట్లో ఇల్లరికం పెట్టుకోవాలనుకొన్నాడు రామిరెడ్డి. బాలిరెడ్డి అందంగా జానపదనాయకుని హుందాలో వుంటాడు. లచ్చుమేగాదు, రావులమ్మకోడలు నాగమల్లిగూడ బాలిరెడ్డినిచూచి మురిసిపోయింది. పెళ్ళికానివారి మనసులో గిలిగింతలుపెడితే, పెళ్ళయినవారి మనసులో బాధ కల్గిస్తాడు బాలిరెడ్డి. అతనావూరుకొచ్చి ఓనెల కాక పోయినా, వైద్యంతో పేరు సంపాదించుకొన్నాడు. మంత్రాలు, తంత్రాలు చేస్తాడు, తాయెత్తులు కట్తాడు. కనీసం పదిమందిరోగులనయినా బాగచేసుంటాడు, అందుకనే వెంకటస్వామి తనకూతురికి బాలిరెడ్డిచేతితో మందు యిప్పిస్తున్నాడు.

అతడివైద్యంతో సంటిదానికి రోగం కుదురుకొంది. బాలిరెడ్డికి వెంకటస్వామి కుటుంబానికి స్నేహం ఎక్కువయి ఇంట్లో వెంకటస్వామి లేకపోయినా బాలిరెడ్డి లచ్చుముతో మాట్లాడుతున్నాడు. అతనిపలుకుల్లో ఎంతో తీపివుందని అనుకునేది లచ్చుము. లచ్చుముకళ్ళల్లో కట్టుకొన్నభర్త, తను కనిపెంచేసంటిది ఏవో పిశాచాలుగా కనపడుతున్నారు, కాని బాలిరెడ్డిదేవత. లచ్చుముప్రవర్తనలో మార్పు చాలవచ్చింది. వెంకటస్వామిని, సంటిని కూడ నిర్లక్ష్యపరుస్తోంది.

ఓనాటిమధ్యాహ్నం చద్దితీసుకుని, పొలంకెళ్ళి వెంకటస్వామికి యిచ్చిపెట్టి, యింటికి తిరిగొస్తోంది. చెరుకుతోటవైపు అప్రయత్నంగా చూచింది. కల్లకాడ నిలబడి చేయెత్తి, పిలుస్తున్నట్లు సైగచేస్తున్నాడు బాలిరెడ్డి. అటుయిటూ చూచింది. గుండెలుబెదరినా, శరీరమంతా చెమటతో తడిసినా, వంశప్రతిష్ఠను, కులగౌరవాన్ని విస్మరించి ధైర్యంగా కల్లకాడ చేరింది. చేయి అందించి లోనికి దాటించుకున్నాడు బాలిరెడ్డి. అంతే!పవిత్రమైన శీలాన్ని, తుచ్ఛకామానికి బలిచేసింది లచ్చుము.

బరువెక్కిన గుండెలతో యింటికి బయలుదేరింది. ఐతేనేం! కులాసాగా, చలాకిగా అడుగులేస్తోంది లచ్చుము.

బాలిరెడ్డి, లచ్చుము ప్రతిదినం చెరుకుతోట్లో కలుసుకొంటున్నారు ఒకప్రక్కన.

వెంకటస్వామి పండినపంటను కళ్ళార కాపాడుకొంటూ యింటినే మరిచిపోయాడు యింకోప్రక్కన.

ఆరునెలలు గడిచాయి.

బావికెళ్ళి నీళ్ళుతెస్తోంది లచ్చుము.

"పెల్లయి, నలుసులుకంటే సరేనా! యింగితగ్యానం వుండఖర్లా! ఏమిసెడుబుద్దులో" అని రావులమ్మ కోడలు నాగమల్లి లచ్చుముకి వినపడేటట్టుగా అంది.

ఈమాటలు వింటూనే అదిరిపోయింది. నాగమల్లి తన ముఖంలో ముఖంపెట్టి నవ్వినట్లయింది. వాడిశూలాలు తనగుండెల్లో చెక్కినట్లయింది, 'తనగుట్టు బయటపడి పోయిందే? అందరినోట్లో తనమాటే వినపడుతాది; యింకెట్లా! ముందుగానే పల్లెవారికి, యిలాంటి రట్టుసంగతి తెలిసిందంటే ప్రాణాలతో బ్రతకనిస్తారా! ఇంతకూ నాగమల్లికెలా తెలిసింది? అది యింకెంతమందితో చెపుతుందో?' అని అనుకొంటూ కడవనెత్తుకొని తొందరగా యిల్లుచేరుకొంది. లచ్చుము.

ఇదెట్లాపోతదని ఆలోచిస్తోంది, లచ్చుము రోట్లోకారం దంచుతూ. ఏదో వూహావస్తూనే తృప్తిగా నవ్వుకొంది తనలో తాను.

ఆరాత్రి గడ్డివాములో కలుసుకొన్నారు బాలిరెడ్డి, లచ్చుము.

"అంతేనంటావా! లచ్చి!"

"అంతే! రేపురాతిరి వెల్లిపోదాం. లేకపోతే మన గుట్టు బయటపడతాది. ఏమంటావ్!"

"సరే! నీయిట్టం.

ఇంకా ఏమేమోచెప్పింది లచ్చుము. అన్నిటికీ వూకొట్టాడు బాలిరెడ్డి.

"లచ్చీ! కొమరయ్య గుంటదానిపెల్లి రేపుమావటాలట! ఒకదినం ముందుగా రమ్మని బలంతం చేసిండారు. అందుకని రావులమ్మత్త సంతపోయింటే సుక్కాల సీర తెప్పించా. సందకాడ బండికట్తారు రావులమ్మోల్లు. నేను యిపుడే పోతుండా, రావులమ్మత్త బండ్లోరా! నే సెప్పిపోతాలే! సంటిదాన్ని బద్రంగా ఎత్తకరా!" అంటూ సిల్కుసెల్లా మెడకు కప్పుకొని కటారుపల్లెకు నడిచాడు వెంకటస్వామి.

"అల్లాగేమావ" అంది లోలోన సంతసపడుతు లచ్చుము. సాయంత్రమయింది. రావులమ్మోల్లు బండి కట్టారు. తనకు తలనొప్పిగా వుందని, జ్వరంతగుల్తోందని చెప్పి లచ్చుము పెళ్ళికెళ్ళకుండా నిల్చిపోయింది.

అలాగే రావులమ్మకోడలు నాగమల్లికూడా పెళ్ళికెళ్ళకుండా నిల్చిపోయింది.

రాత్రి తొమ్మిదిగంటలయుంటది. లచ్చుము కలత నిద్రలో వుంది. మధురస్వప్నాలలో బాలిరెడ్డితో ఎక్కడో స్వర్గంలో ఆడుకొంటోంది. గూట్లో దీపం మిణుక్కుమంటోంది. ఉన్నట్టుండి తలుపు తెరచుకొంది. ఆశ్చర్యపడింది లచ్చుము. తనగుట్టు బయటపడిందేమో నని మంచంలోనే వణికిపోతోంది. వచ్చింది వెంకట స్వామి.

"ఏంటసే! పల్లెలాగుంది?" అన్నాడు, ఆత్రుతగా.

"బాలిరెడ్డి మంచెయ్యలా!"

"ఆపేరువింటూనే మరింత వణికిపోయింది లచ్చుము.

"కొంచెంఆగి, నేనదగలా! ఏంటి? ఎనిక్కి వచ్చిం దావు. పెల్లికిపోలా!" అని అడిగింది.

"కొమురయ్యమావ ఖరమ! పాపం! పెల్లికొడు కొల్లురు కొమురయ్యమావ పెల్లాం యానాది ఎంకటితో. లేసిపోయిందాదని తెలిసిందటనే! తల్లిబుద్దులే గుంటదాని కొస్తాయని. మారు పెల్లొద్దని వల్లిపోయిందారు. కొము రయ్యమావ ఏడుస్తుంటే నాకల్లల్లో నీల్లు వచ్చాయనుకో. ఇక గుంటది బాయిలో పడిపోయినాది. ఎవరో రచ్చింది ప్రాణం నిల్పిందారు. అంతా మసఖరమ ..." అంటూ వెంకటస్వామి గూట్లోదీపాన్ని ఎగ్గిబదాడు. ఈమాటలు వింటూనే లచ్చుము ముఖంలోని కళంతా ఎటో పోయింది. మనసు కలచి వేసినట్లైంది. ఎందుకని? ఎవరోచెప్పినా నంటినట్లైంది— తను చేయదోయినపని తనమనసులో అగ్నిశిఖలా లేచింది. తనుచన్న పాపిష్టిఆన్న!

ప్రాణంకంటే ఎక్కువగా చూసుకొంటున్న భర్త హృదయానికి అగ్నిమంట రగిలేసి, నవమాసాలుమోసి, కనిపెంచిన సంటిదాన్ని కాదని, ఎక్కడికో బాలిరెడ్డితో .. ఛీఛీ! లచ్చుము హృదయంలో భయం పశ్చాత్తాపం ఒక్కసారిగా అలముకొన్నాయి. తను అసలు బాలిరెడ్డితో కలవడమే పొరపాటు. తనజన్మకు శిక్ష ఏమిటో? లచ్చుముకళ్ళముందు తనబ్రతుక్కి పట్టబోయే దుర్గతి కనిపించింది: తనసంటిది—జాన్సు అది కొమురయ్య కూతుర్లాగానే పెద్దదవుతుంది. ఎవరో పెళ్ళిచూపులు కొస్తారు. పెళ్ళికూతురుతల్లి ఎవరితోనో లేచి పోయిందని తెలిస్తే? కొమురయ్య గుంటదానిలాగే తనసంటిది బాయిలోపడి ప్రాణాలు పోగొట్టుకొంటుంది. ....ఈ వూహతో కలిగిన వేదనను, భరించలేక పోతూంది లచ్చుము. మాతృహృదయం కరిగిపోతూంది. తను బాలిరెడ్డితో వెళ్ళిపోతే? భర్త ఎంత వెర్రివాడై పోతాడు? సంటిదెలా అలమటిస్తుంది! దానికి ఆకలయితే ఎవరన్నం పెడ్తారు? ఏడిస్తే ఎవరు బుజ్జగిస్తారు.

కళ్ళనుండి నీళ్ళు కారుతున్నాయి లచ్చుముకు. ఆ వేదనతో అల్లాడిపోతూంది. పదునైన బుంపాలతో ఎవరో— కోస్తున్నారు. ఆలోచనలతో శరీరమంతా చెమటబట్టింది. ఇంకా ఆలోచిస్తుంటే లచ్చుము. ఒక్క సారి తనఆలోచన ఆపుకొంటె. ఒకనిశ్చయానికి వచ్చి తేలికపడిన మనసుతో నిద్రలో మునిగింది లచ్చుము. భళ్ళున తెల్లవారింది. ఇంకా నిద్రపోతూంది లచ్చుము. ప్రొద్దున్నే పనిలోకి వెళ్ళిపోయాడు వెంకటస్వామి. ఎవరూ అనుకోనిది జరిగింది. ఆరాత్రి బాలిరెడ్డి. రాప్పు లమ్మకొడయి నాగిముల్లిని లేవదీసుకొని వెళ్ళిపోయాడు.

మెదడుకు మేత

శ్రీమతి కునూరి అయ్యగారి కనకం.

చం॥ "సరసిజనేత్ర నీ విభుని చారుతరంబగు పేరు చెప్పుమా,
అరయఁగ నీవు నన్నడుగు నాతని పేరిదె చిత్తగింపుమా,
కరియును వారిరాశి హరకార్ముకమున్ శరమద్దమున్ శుకం
బరుదుగ వ్రాయఁగా నడిమి యక్కరముల్ గణుతింపఁ బేరగున్"

పేరు : రంగనాయకులు.

[సారంగం, సాగరం, పినాకం, సాయకం, ముకురం, చిలుక.]

భారతీయ మహిళల స్థితి

ఆంగ్లదేశంలోని మహిళామణులు 1870 వ సంవత్సరంనుండి, ఇప్పటివరకు సాంఘికసేవా రంగంలో ప్రవేశించి అభివృద్ధికార్యాల్లో అంతకంతకూ శ్రద్ధచూపటాన్ని గమనిస్తే మన భారతరమణీమణులు, స్వాతంత్ర్యం (15 ఏండ్లక్రిందటనే మనకు)లభించిన్నీ,— ప్రజాసేవలో ఎంతవెనుకపడిఉన్నారో స్పష్టంగా కనబడుతున్నది. కాని, పరిస్థితుల దృష్ట్యా రెండుదేశాలు అన్నివిషయాలలోను సమానంగానే కనబడుతూఉన్నా, బ్రిటిషు ప్రజల అనుభవాల్ని పరిశీలించి చూచినప్పుడు,— వాటిని అనుసరించి మనం నేర్చుకోవలసిన గుణపాఠాలు కొన్ని లేకపోలేదు. ఈనాడు మనదేశంలో ఉద్యోగాలలో ఉండే స్త్రీలసంఖ్యను విశదీకరించే ఆధారం ఏదీలేదు. 1957—వ సంవత్సరము ఉద్యోగాల్లో ఉన్నమహిళల సంగ్రహాసంఖ్యప్రకారం, సాంఘిక పరిపాలనం, ఆరోగ్యం, విద్య మున్నగు శాఖలలో 7.77 లక్షలని తెలుస్తున్నది. 1960 జూన్, 30— వతారీఖు నాటికి [illegible] లేబు" ప్రకటించిన ఉద్యోగుల సంఖ్య (కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థలలో) 45,100, అనా, మొత్తంఉద్యోగసంఖ్య నూటికి 8.1; ఉజ్జాయింపుగా భారతదేశం పూర్తిగా తీసికొన్న మొదల నూటికి 10— అని చెప్పవచ్చును. ఇందులో— గుమాస్తాలు, టైపిస్టులు, స్టెనోగ్రాఫరులు, అతిథిస్వీకారులు (Receptionists), గ్రంథాలయాధిపతులు (Librarians) — మున్నగు తక్కువతరగతి ఉద్యోగాలలో చాలమంది స్త్రీలు పనిచేస్తున్నారు. ప్రతికార్యాలయంలోను ఉద్యోగాలలో స్త్రీలు స్వల్పశాతం (Percentage) సంఖ్యయందే కనబడుతున్నారు. గొప్పఉద్యోగాలలో అనగా, పర్యవేక్షకులు (Supervisors) మొదలయినవారి సంఖ్య చెప్పదగినంతలేదు. దానికి కారణం పరిమిత సంఖ్యాకులుగనే వారిని తరిబీతుకు తీసుకొంటున్నారు. అలా తయారయ్యేవారికి ఉద్యోగాలు దొరికినా, అందులో ఉన్నతపదవి పొందటానికి ఎంతోకాలం పడుతుంది. భారతీయపరిపాలనలోను, వైదేశికాధికారాల్లోను దాదాపు 20 మంది ఉన్నత పదవుల్లో ఉన్నారు. కేంద్రమంత్రివర్గ [illegible] కార్యాలయాలలో— [illegible] ఐ. ఏ. యస్. లో ఉన్నట్లు, [illegible] వారు [illegible] అల్పసంఖ్యాకులు. రాష్ట్రకార్య సర్వాధికారవర్గాల (State Secretaries) లోను, జిల్లా అధికారపదవుల్లోను, సాధారణంగా, [illegible] లేరనవచ్చును.

[illegible]

[illegible] ఉద్యోగధర్మాలను మహిళలే ప్రశంసనీయంగా నిర్వహిస్తున్నారని [illegible] పెద్ద [illegible] పనులు [illegible] వాటి [illegible] పొందుతూ... మహిళలను [illegible]. అందువల్ల స్త్రీలు [illegible] కలవారం కామనే ఆత్మవిశ్వాసంతో మెలగటం వారికి సహజసిద్ధమయిన స్వభావం అయిపోయింది. కాని, [illegible] మేమంటే, ద్రవ్యార్జనంచేసే బాధ్యతా, సంసారంలో ఏలాటికార్యాలు పైనవేసుకొనేహక్కు యీరెంటినుండి వారు (స్త్రీలు,) తప్పించుకో జూస్తారు. ఏవిషయాలనుగురించిగాని వివరంగా వారు తెలుసుకోవాలి, అనేజిజ్ఞాస వారికి ఉండదు. కాని తగినంతప్రోత్సాహాన్ని— దోహదాన్ని కలగజేస్తే, వారు అన్నిటిలోనూ చొరవచేసికొని పురుషులకంటె నైపుణ్యంతో కార్యాలు కొనసాగించగలరు. పరిపాలనసందర్భంలో ఉన్నతపదవులు వారికి లభించేయెడల ప్రభుత్వ నిర్వహణయోగ్యతలు నిశ్చలమయినఆలోచనలు, పరిస్థితులను అనుసరించి శీఘ్రంగా కార్యాలనుగూర్చి తీర్మానాలు చేయటాలు, త్వరగాను స్థిరంగాను పూర్తిగాను అనుకున్నపనులను ముగించటాలు ముఖ్యంగా ఉండాలి; కాని, అధికారాన్ని చెలాయించటంచేతనే కర్తవ్యాలు జయప్రదాలయి అనుకొన్న ఫలితాల్ని ఇవ్వజాలవు. ఈయోగ్యతలు పైఅధికారుల తరిబీతువల్ల, వారి అజమాయిషీవల్ల క్రిందిఉద్యోగులు నేర్చుకోవాలి. అలాటి (క్రిందిఉద్యోగాలు) స్త్రీలయినా పురుషులయినా, పైఉద్యోగులసలహాలను అనుసరించి తరిబీతుపొందటం అత్యంతప్రధానమని ఊహించాలి. ప్రత్యేకంగా స్త్రీలవిషయాల్నిగూర్చి ఆలోచించినపుడు, వారు, జంకు, భయం పొందకూడదు. లోపంగలవారుగా కనపడరాదు. ఏపనిలోను వెనుకంజ వేయతగదు. మహిళాలోకం సహజంగానే కష్టజీవులు. కాని, కార్యాలయాల్లో ఎక్కువగా పాటుపడగల యువతులు ఇంకా తక్కువగానే ఉండటంచేత, పనులయందు లోటు కనిపించటం దురదృష్టం.

భారతదేశంలో సాంఘికసేవయందు విస్తరించిన నూత్నవిధానాలను అనుసరించి ప్రవేశించిన స్త్రీలఅభ్యుదయమార్గాలు వారిశ్రేయోభివృద్ధికి చాలావరకు ఉపకరిస్తున్నవి. రాజకీయరంగంలో స్త్రీలవిషయంగా చూచినపుడు వారికిమాత్రమే చెందినదేదీ ప్రత్యేకంగా చెప్పదగినది కనబడదు. ప్రజాసామాన్యానికి అంతటికి ఉపయోగపడే సమస్యలన్నీ వాటివాటికి తగినగుణాల్ని కలిగిఉంటాయి. కనుక ఆదృష్టితోనే ఆ యా విషయాలయోగ్యతలు నిర్ణయింపబడటం సంభవిస్తున్నది: కాని స్త్రీ పురుష వివక్షతనుబట్టి కాదు, ఏశాఖలోనైనా పురుషులకంటె ఎక్కువ శక్తిసామర్థ్యాలు చూపగల వనితామణులు ప్రభుత్వరంగంలోగూడా తాము ఎందుకు పాల్గొనరాదో అర్థంకావటం లేదు. మనదేశంలో ప్రాచీనసాంఘిక వ్యవస్థలు, ఆచారాలు, బలవత్తరంగా ఈనాటికీ చెక్కుచెదరకుండా కొనసాగుతున్నవి.

తెలివితేటలుగల యువతులు వివాహంచేసుకోగానే, ఉద్యోగాలనుంచి విరమించటం మనకు నిత్యానుభవం. ఈకారణంవల్ల తరిబీతుపొందిన మహిళలు ఉద్యోగాలకు దొరకటంలేదు. అందువల్ల భర్తతోబాటు భార్యకూడా నౌకరిచేసే యోగ్యత వుండినా, నిష్ప్రయోజనమవుతున్నది. సివిల్‌సర్వీసులో ప్రవేశించి పనిచేసే స్వాతంత్ర్యం—పెండ్లాడినమహిళల సేవావృత్తులకి (ఉద్యోగాలకు) భంగం కలిగిస్తున్నది. ఈదుస్థితి పూర్తిగా తొలగేమార్గం కనబడదు.— వివాహితలయిన స్త్రీలు సాంసారికబాధ్యతలను వహించటానికి తమశక్తిసామర్థ్యాలను పురుషులకన్నా ఇరుమిక్కిలిగా వినియోగించవలసి ఉన్నందుచేత,—వారు రాజకీయంగా పనిచేయటానికి ఆటంకం ఏర్పడుతున్నది. అయినా, ఇలాటిదైవఘటన మహిళలందరికి సహజంగా,— తటస్థించునదే, కాబట్టి, సర్వసామాన్యమని భావించటంలో పొరపాటులేదు.

('హిందూ'—పత్రికనుండి అనువాదము)

బాలానందము :

ఎలకమ్మ పాట

శ్రీ కట్టి రాజేశ్వరరావు

ఏదమ్మా ఎలకమ్మా
ఎక్కడున్నాది ?
అమూల గూటిలో
దులుగున్నాది.

ఎగిరెగిరి చూస్తుంది
ఏమి ఉన్నాదని.
ఆగూటి చివరలో
పాప బిస్కట్లున్నాయి.

ఈమూల చివరలో
ఇడ్లీలు ఉన్నాయి
పైనఅరలో నుంది
పకోడీల పళ్ళెం

ఎగిరెగిరి చూస్తుంది
అందుకుందామని

అంతలో చూస్తుంది
అల్లంత దూరాన
మూతలన్నీ మీద
గట్టిగా మున్నాయి
ఏదిఅందుట లేదు
ఎంతయెగిరి నాను.

అవకాశం దక్కినా
ఆగాగి పోరాదు
ఆశతోనే జీవి
పయనమై పోవాలి.

పడుతూనే లేస్తుంది
పరుగేమొ మానదు
ఎగురగా ఎగురగా
తుట్టతుద కందింది
తీపైన తాయిలం.

పండిత పుత్రుడు

★

శ్రీ వై. రాంబాబు.

ఆంధ్రకవితా పితామహులు పెద్దనగారు జారిపోతున్న, వల్లెవాటుగా వేసికొన్న కాశ్మీరసాలువుని పైకి నెట్టి, అధివసించినపీఠంనుండి పైకిలేస్తూ బరువుగా నిట్టూర్చారు. హృదయంలోనివ్యథ అనిట్టూర్పులో అతిస్పష్టంగా ధ్వనించింది. అటూయిటూ పచార్లుచేస్తూ ఆలోచిస్తున్నారాయన.

[illegible] పుత్రుడు. వాడా పండితపుత్రుడు. అనుదినమూ [illegible] దబ్బలాటలుతప్ప, చదువంటే సుతరామూ శ్రద్ధలేదు. గోలీకిళ్లలు, కోతికొమ్మొచ్చులు ఆడుకోడం, లేకపోతే గిల్లికజ్జాలు... అంతకూ ఏమీ తోచకపోయినట్లైతే, [illegible] యాత్రలు సాగించి [illegible] కోడం... ఇట్లా సూరన వేళకి [illegible], ఇంటిపట్టున ఉండక ఊరంతా తిరిగివస్తాడు. [illegible] [illegible] ఇస్తాడు. [illegible] [illegible] [illegible]

కాని, [illegible] — "[illegible] [illegible]" అని. [illegible] [illegible] — [illegible] — [illegible]." అని విసుగుకొనేవారాయన.

పెద్దనగారు గృహాంతరంలోని శారదామందిరంలోనికి అడుగుపెట్టారు. ఎట్టయెదుట వీణాపాణిని శారద కలకల నవ్వుతూన్నట్లుగా, గలగల వీణానాదం చేస్తూన్నట్లుగా, వినవిన వేదార్థాలను విప్పి చెబుతూన్నట్లుగా మనోహరాకృతితో కన్పిస్తోంది. పెద్దనగారు శిరస్సువంచి, వినయపూర్వకంగా నమస్కృతి చేసి, ఆసీనులయ్యారు. విషణ్ణవదనంతో, దేవివదనం మీద చూడ్కులునిలిపి, "దేవీ! సూరన పండితపుత్రుడనని ఋజువుచేస్తున్నాడు. నీవింక నిర్లక్ష్యంచేయకమ్మా! వానిరసనపై తాండవించి, కావ్య జ్ఞానమ్మును కలిగింపుమమ్మా!" అంటూ అంజలి ఘటించి, [illegible] [illegible] గుడిగంటలు [illegible] ధ్వనించాయి. పెద్దనగారు మందస్మితాననంతో దేవివంక చూశారు. దేవి అభయమిస్తున్నట్లుగా ఆయనకు కన్పించింది.

ఆయన మందిరంలోనుండి బయట కడుగు పెట్టారు. ఎదురుగా సూరన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] "[illegible]! [illegible] — [illegible] — [illegible]" [illegible] [illegible].

"[illegible]!" [illegible] [illegible]

[illegible] [illegible]. తేదా, [illegible] ఎగిరిపోయేవాడు. ఏమో, కొంతదారిన బడినాడనీ సంతృప్తిచెందారు పెద్దనగారు —.

ఒకరోజు రెండుఝాములవేళ పెద్దనగారికి ఆస్థానమునకు రావలసిందిగా రాయలవారినుండి వర్తమానం వచ్చింది. అవసరమైనకార్యం లేనిదే రాయల

వారు కబురు పంపబోరని తెలిసి, పెద్దనగారు ఆత్రముతో పఠనమందిరంనుండి. దుస్తులుమార్చుకుండగనే, కొలువుకు బయలుదేరారు. తండ్రిగారటు వెళ్ళగానే, సూరన పఠిస్తున్న తాళపత్ర గ్రంథాన్ని ఠక్కున మూసివేశాడు. మనసు ఆటలపైపు లాగుతోంది. లేచి పోవడానికుద్యమించాడు; — కాని — తండ్రిగారాతని కళ్ళముందు ప్రత్యక్షమయ్యారు. "దేవి! సూరన పండితపుత్రుడనని ఋజువు చేసుకొంటున్నాడు" అన్న పెద్దనగారి బాధాపూరితవాక్కులాతని శ్రవణేంద్రియాల్లో ప్రతిధ్వనించాయి. పైకి లేచిన సూరన తిరిగి పీఠంముందు కూలబడ్డాడు.

మనస్సు ఆటలపైపు — ఇటు తండ్రిగారి మాటలపైపు ఊగిసలాడుతోంది. మిత్రులు తనకై యెదురుచూస్తుంటారు. కాని, తను వెళ్లితే తండ్రిగారు బాధపడతాడు- ఎటూ నిశ్చయించుకోలేక, అల్లాగే కూర్చుండిపోయాడు. సూరన. ఇంతలో పెద్దనగారి సతీమణి అక్కలక్ష్మమ్మగారు ఫలహారముల పళ్ళెరముతో అక్కడకువచ్చారు— "నాయనా! ఎంతశ్రద్ధగా చదువుతున్నావు? .... తండ్రికి తగ్గ కొడుకువురా నీవు. నిద్రాహారాలు మానివేసి, అదేం పాపమో — నగరమంతా నిన్ను చెడ్డవానిగానే చెప్పుకొంటారుగాని — నీకెంత బుద్ధి ఉంది .... అయ్యో! శ్రద్ధగా చదువు. నాయనగారి గౌరవం నిలబడాలి ...." అంటూ ఆమె కొడుకును. గ్రద్దీపించుకుంటూ, ముద్దుగుంటూ, కొత్త కిచ్చే నిలిచిలబడి — "ఇదిగో! లడ్డుపాలు చేశాను - తినరా నాయనా!" అంటూ ప్రేమతో ఫలహారముల పళ్లెరం అతనిముందుంచారు.

సూరన క్షణంసేపు నిశ్చేష్టుడైనాడు - అబ్బ! మాతృప్రేమలో ఎంత తీయందనముంది? - కొడుకు భవిష్యత్తు సువర్ణమయం కావాలని మాతృహృదయంలో ఎంత ఆశవుంది. ఇవేమీ తనకు తెలియక దుష్ప్రవర్తకుడన్న మచ్చ తెచ్చుకున్నాడు. ఇక, ఇల్లు కదలనే కూడదనుకున్నాడు సూరన. రెట్టించిన ఉత్సాహంతో, శ్రమించి, తరిని మహాపండితుడవు కావాలని నిశ్చయించుకొన్నాడు.

దినాలు, నెలలు సంవత్సరాలు గడచిపోయాయి. ఒకనాడు —

ప్రసన్నశారద ముందు ఆసీనులై, "దేవి! నన్ను గ్రహించావు. సూరన మహాపండితుడైనాడు. ఇదంతా నీకృపాలబ్ధియే అని ఆనందసంభ్రమాలతో, వినయులై, అంజలిఘటించారు పెద్దనగారు.—

భోజనాలయొద్ద—

పెద్దనగారన్నారు — "లక్ష్మీ! నీకుమారుడు పండిత పుత్రుడు కాదుసుమా!" అని.

అక్కలక్ష్మమ్మగారు మందస్మితంచేసి. "కారణం లోకం నవ్వుతుంది - పండితపుత్రుడు దేనాడు - మహా పండితుల ... " అన్నారు.

పెద్దనగారితో ..., ... సూరనను ... వారు తృప్తిపడి.

"ధైర్యసంపదను ఒకేసారి చస్తాడు. పిరికివాడు అనేకసార్లు చస్తాడు" "షేక్స్పియర్"

"కళ, కళకోసమే" "రవీంద్రనాథ్ టాగూర్"

"ప్రతిదినం నిద్రపోయేదే ప్రతిదినం" "శ్రీ"

"ప్రజలకోసం, ప్రజలు ఎన్నుకొనబడిన ప్రజాప్రభుత్వానికి ప్రపంచంలో ఎప్పటికీ నాశనంలేదు" "అబ్రహాం లింకన్"

"కష్టాలలో, క్లిష్టపరిస్థితులలో నైతికసూత్రాలను ఉల్లంఘించనివాడే సర్వదుఃఖములనుండి విముక్తి పొందగలడు. ఈ సత్యాన్నే వేలకొలది పురాణకథలు, మహాపురుషచరిత్రలు ఉద్బోధిస్తున్నాయి." "డా. రాజేంద్రప్రసాద్"

"నా అభిప్రాయాలను వెల్లడిస్తున్నాను. అవినచ్చితే, ప్రజలు నన్నే ఎన్నుకుంటారు. నచ్చకపోతే, నన్ను నెట్టివేయనీయండి" "థాకిన్ నూ"

కథానిక

నేరము

★

శిక్ష

రచన:
శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, బి.ఏ.

రైలుబండి భయంకరశబ్దంచేస్తూ తన హెడ్ లైట్ వెలుగుతో చిరుచీకట్లను చీల్చుకుంటూ వెడుతోంది: మొదటి తరగతి పెట్టిలో కూచుని తనకు రావలసిన బకాయిల తాలూకు లెక్కలు చూచుకోటంలో నిమగ్నుడైన ఆనందరావు ఆవులించాడు దీర్ఘంగా: "ఏమండీ! ఇక ఆ లెక్కలు రేపటికి వాయిదా వెయ్యకూడదటండీ!" అంది అతని శ్రీమతి.

శ్రీమతి నోటినుండి ఊడిపడ్డ ఆ పలుకులు విన్నా విననట్లు, ఆనందరావు తలపైకెత్తి "రాధా, కాస్త ఓవల్ టిన్ కలుపుతావూ!" అని అడిగాడు.

"తయారు చేసిస్తా గానీ, ఈరోజుకు ఇక మీరు ఆ లెక్కలు ఆపేయండీ!" అన్నది, కంఠంతో ఒకవిధమైన అనురాగాన్ని తొణికిసలాడిస్తూ.

"పిచ్చిపిల్లకు ఎంతటిమమకారం" అని అనుకున్నాడు స్వగతంగా, అతడు.

పని ఆపి బయటిదృశ్యం చూశాడు అతడు. అప్పటికి చీకటి దట్టంగా పోవటంవల్ల బయట ఏమీ స్పష్టంగా అగుపించటంలేదు. అప్పుడప్పుడు పెట్టిలోనికి గాలి రివ్వున వీస్తోంది. వేసవి తొలిరోజులవటంవల్ల ఆ చల్లటి వాయు తరంగాలు మనస్సుకు ఎంతో ఆనందాన్ని చేకూరుస్తున్నాయి.

"ఓవల్టిన్ పుచ్చుకోండి." అన్న రాధ మాటతో ఆనందరావు తలత్రిప్పి చూశాడు. కప్పు ఖాళీ చేశాడు. మరి కొద్దినిమిషాల్లో తన కాగితాలతనిఖీ ముగించి ఒక్కమారు ఒళ్ళువిరిచాడు. రాధ ఆ కాగితాలను సర్దుతోంది,

"రాధా! నేను ఈరోజు తెలుగు పేపరు చదవలేదు. స్వంతపని ఎక్కువగా ఉండి, అసలు న్యూస్ పేపర్ చదవాలనే సంగతి స్ఫురించదు, ఆ పేపరు ఇల్లాగివ్వు!" అని అడిగి పేపరుతీసుకున్నాడు. పేజీలు త్రిప్పుతుండగా అతనిదృష్టి "ప్రియునిచే మోసగింపబడ్డ పడుచు రైలుక్రిందబడి ఆత్మహత్య" అన్నవార్తను చూడగానే ఆనందరావు హృదయాంతరాళంలో [illegible] బాధ [illegible]. ఎవడో ఒక దుర్మార్గుడు చేసిన పాపానికి, పాపం ఒక నిండుప్రాణం బలిఅయింది. పేపరుమీదనుండి అతనిమనస్సు మరలింది. అతని ఆలోచనలు ఏవో స్మృతులలోనికి, అల్లా అల్లా గతంలోనికి పరుగెత్తాయి....

దాదాపు పదిహేను సంవత్సరాల క్రితం మద్రాసులో కాలేజి చదువు ముగించి, తాను తన సొంతవూరు

విశాఖపట్టణం చేరుకున్నాడు. అప్పుడు తనవయస్సు దాదాపు పాతికసంవత్సరాలు. తాను రోజూ ఉదయాన్నే లేచి అల్లా రెండుమైళ్ళు నడచివచ్చి కాలకృత్యాలు తీర్చుకుని, టిఫిన్ కాస్త ముగించి ఏవైనా పుస్తకాలు, పత్రికలు చదవటం మొదలెట్టేవాడు. పది గంటలు దాటగానే అల్లా బయటికెళ్ళి మిత్రులను పలుకరించి ఏదో ఒక కాఫీక్లబ్ లో కూచుని ఓ.గంటసేపు స్నేహితులతో కాలాన్ని పనికిరాని విధంగా గడిపేవాడు. ఇంటికి వచ్చి భోజనంచేసి, అల్లా సుఖంగా మూడువరకు నిద్రలో ఉండేవాడు. మళ్ళా నాలుగుగంటలకల్లా కాఫీ సేవించి, బయుపగకు ఇంట్లో తనతల్లితో కబుర్లుచెప్తూ కొంత, పొరుగింటి పిల్లలతో సరదాగా కాలంగడుపుతూ కొంత, ఆరు గంటలకల్లా నీటుగా తయారై బయలుదేరి అల్లా బీచ్ వైపు నడకసాగించేవాడు; ఇక రాత్రి భోజనం, కథలు, నవలలు పఠించడం, నిద్ర! ఇది తన దినచర్యగా ఉండేది.

మద్రాసు వదలి విశాఖపట్నం చేరాక దాదాపు పదిహేనురోజులు గడిచాయి. క్రితంరోజు తాను సినిమాకి వెళ్ళటంవల్ల ఆరోజు తాను పక్కమీదనుండి లేచేసరికి దాదాపు ఎనిమిదిగంటలు కావస్తోంది. మెల్లిగా కళ్ళు తెరచేసరికి గదిలో కసువు ఊడుస్తున్న పనిమనిషి కంటబడింది. తను కళ్ళు నులుముకుంటూ లేచి కూచున్నాడు. పనిమనిషి పలకరించుకుని తనపని ముగించుకొని వెళ్ళిపోయింది:

ఆమెను చూసి, అప్పుడే నిద్దుర లేచిన ఆనందరావు ఎవరీమె ఇంట్లో చేరి ఎన్నిరోజులైందో! ... ఇంటి కోడలిగా తన హృదయాన్ని ముద్రవేసి ... వాల్సిన ఈ అందగత్తె తన ఇంట్లో చాకిరీచేయటమా? విధి విధానం ఎంతవిచిత్రమైనది; కష్టం ... ఒక్కరూ ఏదో ఒకటి చేసుకోవాలని ప్రకృతి శాసించినప్పటికీ, ఈ యువతి బ్రతుకుతెరువు కల్పించే విషయంలో మాత్రం అతను కొంత, ... దారిద్ర్యం చాడిని అనుకోక తప్పదు. చందమామ అందచేసే చల్లటి తెల్లటి వెన్నెలయినందు కార్ ... తలుకుల్లా, ఈమె సహజసౌందర్యమందు కాలేజి అమ్మాయిల అవహాస్యపు ... దిగదుడుపే; ఈమె ఎవరో అమ్మ నడగాలి.

“ఒరేయ్ ఆనంద్ ఇంకా లేవలేదుట్రా” అన్న శేషమ్మగారి కేకతో ఆనంద్ ఉలిక్కిపడి తన ఆలోచనలకు స్వస్తిచెప్పి స్నానానికని క్రిందికిదిగి వెళ్ళాడు. స్నానమయ్యాక టిఫిన్ తీసికుంటూ “అమ్మా మనపని మనిషిని మార్చారా ఏమిటి? ఇదివరకు మనఇంట్లో పనిచేస్తుండే అచ్చమ్మ ఏమైంది?” అని అడిగాడు.

“అవున్రా ఆనంద్; పాపం ఆ అచ్చమ్మ పదిహేను రోజులక్రిందట చచ్చిపోయింది. దానికూతురు గౌరి ఆ రోజు మళ్ళీ పనిలోనికొచ్చింది. పాపం తల్లిచావుతో ఆ గౌరి దిక్కులేనిదైపోయింది. ఇప్పుడు మనంతప్ప దానిని ఆదుకోనేవారెవరున్నార్రా?” అని అంది. అమ్మ చెప్పిన మాటలు తనకు ఆశ్చర్యాన్ని గొలిపాయి, మొన్నమొన్నటి ఆ గౌరికీ, నేటిగౌరికీ, గల భేదాన్ని గనక ఆలోచిస్తే ఎవరికైనా సంభ్రమాశ్చర్యాలు కలుగక మానవు, గౌరిలో ఎంతటిమార్పు! ఆరోజంతా ఆనందరావు ఆలోచనల్లో ప్రశాంతవదనం. ఆమె ముగ్ధసౌందర్యం ప్రతిఫలిస్తూనే వున్నాయి.

సాయంత్రం నాలుగుగంటలకు తనగదిలో కూచుని ఏదో పుస్తకం తిరగేస్తుంటే, గది ఊడ్వటానికి గౌరి చేతిలో చీపురుతో వచ్చింది. గౌరి అందాన్ని చూచిన ఆనందరావు హృదయం సంతోషంతో ఎంత ఉప్పొంగి పోయిందో, ఆమె దీనమైన సంగతి తలచుకోగానే అంతగా కృంగిపోయింది.

ఒంటరిగావున్న గౌరి, కిటికీలోంచి ఆమెమీద పడుతున్న లేత సాయంకాలపు నీరెండ వాల్చిన ఆమె కళ్ళు, మెడ దాగాటే ముగ్ధ సౌందర్యం, ఆమె ప్రతి కదలికలో తొణికిసలాడే మనోహరత్వం అన్నీ ఆనందరావు మనస్సు ఆకర్షించుకుని అలాగే దానిని పట్టిస్తున్నాయి. ముసురుకుంటున్న ఆలోచనలు, ఎదురుగా మనిషి ... తీగసాగిన అలలు అనిపించని ... నాశనం చేసాయి. అతడి పెదవులు కదిలాయి అప్రయత్నంగా.

“గౌరీ!” అని. “ఏమిటి బాబుగారూ!” వినయంగా పలికింది గౌరి వంచినతల పైకెత్తి.

“మీ అమ్మ చచ్చిపోయిందటగా?”

“అవును బాబూ, పదిహేను రోజులైంది.” అన్నది. ఆమె ముఖంలో ఆకథ తెరలాగా క్రమ్ముకుంది.

“గౌరి, నీకు భయందేనికి? నేను, అమ్మ, నాన్న ఉన్నాముగా!” అని అన్నాడు ఆనందరావు, మేడ

క్రింద శేషమ్మ కేకేయటంతో, గౌరి వడివడిగా మెట్లు దిగి వెళ్ళిపోయింది.

రోజులు గడచిపోతున్నాయి. ఆనందరావు అవకాశం చిక్కినపుడల్లా గౌరితో మనసు విప్పి మాటాడేవాడు; గౌరికూడ కొంచెం హుషారుగా మాటాడటం వల్ల వారిద్దరిమధ్య సన్నిహితత్వం ఏర్పడసాగింది.

ఒకరోజు సాయంకాలం తన తండ్రిగారు పనిమీద విజయవాడకు బయలుదేరారు. అమ్మ పొరుగింటికి వెళ్ళింది. గౌరి ఇంటిపని ముగించుకొని వెళ్ళిపోతోంది. "గౌరీ!" తాను మేడమీదనుండి పిలిచాడు. వెళ్ళిపోతున్న గౌరి చరచర మెట్లెక్కి "ఏమిటి బాబూ" అని దగ్గరికి వచ్చింది.

"ఏమీ లేదు, క్రింద టేబులుమీద పుస్తకం తీసుకురా!" అన్నాడు. గౌరి అక్కడవున్న పుస్తకాన్ని తెచ్చి "ఇదిగోండి బాబూ" అని అందించింది. తాను పుస్తకంతో బాటు గౌరి హస్తాన్ని తన చేతుల్లోనికి తీసుకొని "గౌరీ! ఎన్నాళ్ళనుండో ఈ అవకాశంకోసం ఎదురుచూస్తున్నాను. నిన్ను మనసారా ప్రేమించాను." అని అన్నాడు.

"బాబూ, ఇదేమిటి?" అంది తికమకపడుతూ గౌరి. ఆనందరావు మాటలు అర్థంకావటంలేదు. మాటలు వినిపించటంలేదు. సిగ్గుపడి అతని చేతులలోంచి తన చేతిని లాక్కోవటానికి గౌరి, "బాబూ, యిదేంటి బాబూ? పెద్దాన్ని" అంది కంఠంలో వణుకుతూ. "గౌరీ, ప్రేమకు అంతస్థులులేవు- వయోభేదాలు లేవు, నన్ను కాదనకు. మనం పెళ్ళిచేసుకుందాం" రహస్యంగా ఆమాటలంటూనే గౌరి అతడి మాటలనే నమ్మింది. ఆవేశానికి లోనై గౌరి తనకు తాను మరచిపోయింది ఒక్కక్షణం.

కాలచక్రంలో మూడుమాసాలు మూడుక్షణాల్లా గడచిపోయ్యాయి. ఒకరోజు సాయంత్రం ఇంటిపని ముగించుకొని వెళ్ళిపోతున్న గౌరి హఠాత్తుగ తూలి క్రిందపడిపోయింది. అమ్మ అక్కడే ఉంటంవల్ల కంగారుగా కేకేసింది. వెంటనే తాను వెళ్ళి గౌరి పరిస్థితిని డాక్టర్ గారికి ఫోన్ చేశాడు, ఆయనవచ్చి గౌరిని పరీక్షించి తనను బయటికి పిలిచి "ఆ అమ్మాయికి నెల తప్పింది. అందుకు కాస్త నీరసంగా ఉంది. ఈ మెడిసిన్ తెప్పించి ఇవ్వండి" అని ఓ చీటి ఇచ్చాడు.

ఈ వార్త వినగానే తనగుండెల్లో రైళ్ళు పరుగెత్తాయి, నెమ్మదిగా వెళ్ళి "అమ్మా, గౌరికి నీరసమని డాక్టర్ చెప్పాడు. వంటాళ్ళను కొంచెం ఓవల్‌టిన్ కలుపుకురమ్మను!" అన్నాడు. "అల్లాగే నాయనా!" అని శేషమ్మ వెళ్ళగానే "గౌరి, గౌరి" అని అన్నాడు తాను కంగారుగా; గౌరి కళ్ళుతెరచి చూచింది "ఏమిటి?" అన్నట్లు. "గౌరీ! కొంపమునిగింది. ఈ సమయంలో నువ్వు నాపరువు దక్కించాలి. నావల్ల ఈ తప్పిదం జరిగిందని పదిమందికి తెలిసిందంటే ఎల్లాగు? అమ్మా నాన్నలకు తెలిసిందంటే పరిస్థితులు ప్రమాదాలకు దారితీస్తాయి. నీవే నన్ను కాపాడాలి." అని అన్నాడు తాను తీగపోయిన గొంతుకతో.

ఆమాటలకు గౌరి కళ్ళుమూసుకుంది- కాని ఆ రెప్పలమాటున కళ్లను కమ్మిన చీకటిపొరలు, అంతకంటె దట్టంగా ఆమెమనస్సుని క్రమ్మిన దట్టమైన తెరలు. ఆమె తీసుకొన్న గాఢాంధకారంలో మునిగి మేనుమానికి విప్పుకొన్న కాళరాత్రులు- ఇవేమీ అతడికి కనిపించలేదు ఒక్కక్షణమాత్రమైనా. "గౌరీ! నేను తప్పుచేశాను. చేసిన తప్పును ఒప్పుకున్నాను. కాని ఈ సమయంలో నీవు నా పేరును బయటపెట్టవద్దు. ప్రస్తుతానికి మాత్రం నన్ను క్షమించు" అని పలికాడు. హృదయంలో అంతులేని వేదనతో సంపూర్ణంగా ఏర్పడ్డ గాంభీర్యంతో...

"ఇదిగో ఓవల్ టీన్" అని అంటూ శేషమ్మ గ్లాసు అందించింది. కొంతసేపటికి గౌరి లేచికూర్చుని "ఇక నే వెడతానమ్మా!" అని అంది శేషమ్మవంక చూచి.

"అదేమిటే అప్పుడే వెడతానంటావ్, ఇక్కడే పడుకో. నీరసం తగ్గేదాకా," అంది శేషమ్మ.

"లేదమ్మా! వెడతా," అంటూ మెల్లగా లేచి ఒక్కసారి ఆనందరావు వంక చూచి ఆమె వెళ్ళిపోయింది అటు తర్వాత... తనకు నిద్ర పూర్తిగా దూరమైపోయింది, తాను చేసిన నేరానికి తన కళ్లాంటి శిక్షవిధింపబడుతుందో, రేపుప్రొద్దున తాను నలుగురిలో ఎల్లా తలెత్తుక తిరుగుతాడు; అసలు గౌరికి తనముఖం చూపటమెల్లా?" ఇల్లాంటి ఆలోచనా పరంపరలతో అతనిహృదయం తీవ్రమైన ఆందోళనలకు గురిఐంది.

రోజుకు మల్లే ఆరోజుకూడ భళ్ళున తెల్లవారింది, కానీ రోజుకుమల్లే పనిచేయటానికి వచ్చే గౌరి ఆరోజు పనికి రాలేదు.

ఐదు రోజులు గడచాయి, ఆరోజు ఉదయం శేషమ్మ ఆనంద్, ఆగౌరి ఆరు రోజులనుండి పనికి రావటంలేదు, ఏమైందో కనుక్కోవాలిరా! అన్నది. తనకి ఆపని చెప్పకపోయినా, ఆనందరావు గౌరి పాకవద్దకెళ్ళాడు, ఆపూరిపాక తలుపులు బార్లా తెరచుకుని ఉన్నాయి. చూస్తుండగా. ప్రక్క పాకలో ఆవిడ బయటికివచ్చింది. "ఏమమ్మా, మాపనిమనిషి గౌరి ఎక్కడికెళ్ళింది? ఇంట్లో లేదా?" అని అడిగాడు.

"అయ్యో, బాబూ! మీకింకా తెలీదంటె! అది ఎవడితోనో లేచిపోయింది; రెండుమూడు మాసాల నుండి దానివాలకం చూస్తూనే వచ్చాను. పైగా ఈ మధ్యనే తెలిసిందటకూడ, దాని అమ్మ కడుపున అది చెడబుట్టింది" అన్నది. అంతకుమించిన మాటలను ఆనందరావు వినలేకపోయ్యాడు. తిరిగితిరిగి మధ్యాహ్నానికి చేరాడు యింటికి. సుగంధ పరిమళంలా ఊరంతా ప్రాకిపోయిన ఈ వార్తని తన తల్లిదండ్రులు కూడ గౌరిని దూషించారు.

తరువాత కాలం గడిచేకొద్దీ అంతా ఆమెను మరచి పోయ్యారు. తనకు రాధాదేవితో వివాహం జరిగిపోవటంతో, ఆనంద క్రమంగా గౌరిని మరచిపోయినట్లున్నాడు. కానీ పేపరులో వార్త చదువగానే తన కళ్ళముందు తన గతచరిత్ర అగుపించింది. ఆనాడు గౌరికి అన్యాయం చేశాడు. ఆనాడు ఆమె [illegible] గంగలో కలిసేను. ఆనాడు [illegible], ఆనందరావు మనస్సులో [illegible] బయలుదేరింది.

వేగంగా పరుగిడుతున్న బండి [illegible] ఆగిపోయింది, ఆకస్మికంగా నిద్రలోయున్న రాధాదేవి ఉలిక్కిపడిలేచి "ఏమిటండి" అన్నది. అప్పటికే బాగా తెల్లారింది! బయట ప్రయాణీకుల కోలాహలం అధికమౌతుంది. విచారిస్తే ఎవరో ఒక అభాగిని రైలుక్రింద బడి ఆత్మహత్య చేసుకుందన్న వార్త వినవచ్చింది. ఆనందరావు మనుష్యు మనసులో లేడు. ఈసంఘటన అతన్ని కదిల్చివేసింది. [illegible] సంవత్సరాల ఆనంద రావు ఎండినాకులా వణికాడు. రైలు [illegible] దురు చేరింది విశాఖపట్నం.

ఆనందరావు ఆరోగ్యం దబ్బతినసాగింది. రాధా దేవి మనస్సు మనసులో లేదు. డాక్టర్ ఎంతధైర్యం చెప్పినా ఆమెకున్న కలత పమాత్రం తగ్గలేదు. ఆమె ఆనందరావువద్ద కూచుని అతనికి సపర్యలు చేస్తోంది.

నీరసంగా ఉన్న ఆనందరావు కళ్ళుతెరచి "రాధా కాస్త ఓవల్‌టిన్ ఇస్తావూ" అని అడిగాడు, దగ్గర్లోనే నిల్చుని భగవంతుడు తనయజమానిని కాపాడాలని మనసులో ప్రార్థించుకుంటూన్న జీవన్ వెంటనే ఓవల్‌టిన్ కలిపి "ఇదిగోండి అమ్మగారు" అనిఅందించాడు. రాధాదేవి ఆకప్పుతీసుకుని భర్తవద్దకు వచ్చింది. ఆనందరావు సగంత్రాగి తలవిదిలించాడు, కొద్దిక్షణాలు మౌనంగా గడిచాక "రాధా, నాఆరోగ్యం విషయమై డాక్టరుగారేమన్నారు?" అనిఅడిగాడు. ఆదుర్దాగా.

"విశ్రాంతి అవసరమన్నారు. ఎట్లాంటి ఆలోచన లను రానివ్వకూడదన్నారు"

"బాబుగారూ! మీఆరోగ్యానికేమీ భయంలేదన్నారు. ఐదారు రోజుల్లో మీఆరోగ్యం పూర్తిగ నయమవుతుందన్నారు." అని అన్నాడు జీవన్ కల్పించుకుని, ఆమాటలకు ఆనందరావు ముఖంలో సంతోష రేఖలు పొడసూపాయి కాని. సూటిగా జీవన్ ముఖాన్ని చూడలేకపోయాడు, ఆముఖం చూడాలనుకున్నప్పుడల్లా ఆముఖంమీద ఉన్న పెద్దమచ్చ తనను కొట్టొచ్చి నట్టుఅగుపించేది.

"ఏమండీ! మిమ్మల్నొక్కమాట అడగనా?" అంది రాధాదేవి.

"అడుగు, రాధా!" అన్నాడు ఆనందరావు [illegible].

"మీరు రైలుక్రిందపడ్డ స్త్రీని చూసి ఎందుకలా భయంగారుపడతారు?" అని ప్రశ్నించింది, ఆప్రశ్న వినటం తోటే ఆనంద హృదయంలో [illegible] యింది. ముఖంలో రంగులు మారాయి, [illegible] వచ్చింది. ఆనందరావు [illegible] గ్రక్కాడు [illegible].

"అయ్యో, రక్తం" అని అరిచింది రాధాదేవి కంగారుగా.

"జీవన్! నీవు త్వరగా వెళ్ళి డాక్టరును తీసుకురా!" అన్నది. పరుగుతీశాడు.

"ఇదేమిటండీ! ఈరక్తమేమిటి? ఏమిటీదారుణం!" అని అంది రాధాదేవి భర్తను తనహృదయానికి చేర్చుకొని; అతని పెదవులమీదనున్న రక్తాన్ని పైట కొనతో తుడుస్తూ. అతడు ఆయాసపడుతున్నాడు.

"రాధా! ఇది కేవలం నేను చేసిన నేరానికి అనుభవించే శిక్ష. తప్పుచేసిన వాడెవడూ శిక్ష ననుభవించకుండా తప్పించుకోలేడు. నేను ఇన్నాళ్ళనుండీ సీతావిషయాన్ని గురించి చెప్పాలని తాపత్రయ పడ్డాను. ఈ నాటికి నా కా అవకాశం లభించింది.

సీతాదేవి వాత్సల్యానికి ద్రోహం చేసిన ఆ అభాగ్యురాలిని నా కోరికకు బలిచేశాను. ఆమె తప్పటడుగా గర్భం దాల్చింది. నావల్లో మా పరువు అడ్డువచ్చాయి ధైర్యంగా పెళ్ళిచేసుకోవడానికి. ఆమె వెళ్ళిపోయింది ఎక్కడికో అప్పుడు ....

మనవాళ్ళ క్రొత్తలో నాగినుండి నాకొక ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరంలో నా రోతనకు పుట్టిన వాడు పుట్టినట్లు, వాడిని మద్రాసులోని అనాథాశ్రమంలో అప్పగించినట్లు, వాడిముఖంమీద ఒక పెద్ద మచ్చ ఉన్నట్టు వ్రాసింది! ఆ ఉత్తరం ఎక్కడనుండి వచ్చిందో కూడా గుర్తుపట్టడానికి వీలుకాలేదు. నేను వెంటనే అనాథాశ్రమం వెళ్ళి, అక్కడ వాడిని చూచి వాడిపోషణకు ప్రత్యేక శ్రద్ధవహిస్తూ వచ్చాను. చివరకు వాడిని మనఇంట్లో పనిమనిషిగా చేర్చుకొన్నాను." అని చెప్పుకున్నాడు నిర్ఘాంతపోయిన రాధతో.

"రాధా! పదమూడు సంవత్సరాల క్రితం మన వివాహమైన రాత్రిలో నేను జీవన్ ను తీసుకువచ్చి నీచేతుల్లో పెట్టి "ఇడు నా కొడుకు" అనిచెప్పిందీ, నీ హృదయం ఎలా బాధపడిందో ఊహించావు. ఇప్పుడు నీవు గ్రహించావు, నానుభవిస్తున్న అన్యాయ హృదయం..." అతనికి మళ్ళీ గుండెల్లో పోటు వచ్చింది. "అమ్మా!" అని మూలిగి "రాధా! పదవ్వవు. చేసిన నేరానికి శిక్ష అనుభవిస్తున్నాను. జీవన్ ను నీచేతుల్లో పెట్టాను. జీవన్. టీ. వి. సి." అనబోయాడు. జీవనము ముగిసింది. ★

వార్తావళి

శిశుదినోత్సవం

ఆంధ్ర మహిళాసభ హైదరాబాదు శాఖలో శిశుదినోత్సవం వైభవంగ జరుపబడింది. యువజనమంత్రి సతి శ్రీమతి కృష్ణవేణీ సంజీవయ్య పతాకావిష్కరణ గావించింది. బాలికల ఆశ్రమాలయం, సంగీత విద్యాలయం విద్యార్థులు జాతీయగీతాలు ఆలపించారు.

అటుతరువాత సూత్రయజ్ఞం జరుపబడింది. వైష్ణవ జనతో గీతం, రామధున్ విద్యార్థులు పాడుతుండగా, సభకు విచ్చేసిన మహిళలు తక్లీ వడికారు. శ్రీమతి కృష్ణవేణీ సంజీవయ్య తమ ప్రసంగంలో స్త్రీ ఏదేశానికి, జాతికి చెందినదైనప్పటికీ మాతగా ఆమె తన కర్తవ్యాన్ని నిర్వహించాలని, తన యావచ్ఛక్తిని పిల్లల జీవితాన్ని తీర్చిదిద్దడానికై కేంద్రీకరించవలయాలని ఉద్బోధించారు.

శ్రీమతి చంద్రమతీదేవి వందన సమర్పణ చేశారు. మహిళలకు పండ్లు తాంబూలాలు పంచబడినవి. ఈ సమావేశానికి ఆంధ్ర మహిళాసభ సభ్యురాండ్రు, పలువురు ప్రముఖ మహిళలు విచ్చేశారు.

హైదరాబాదులోని ఆంధ్రయువతీ మండలిలో శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారి పతాకావిష్కరణ చేశారు. శిశువిహారు బాలబాలికలు కుమారి శ్రీలక్ష్మి శిక్షణలోనే ప్రార్థనాగీతం, జాతీయగీతం ఆలపించారు.

శ్రీమతి సీతాకుమారి సభ్యురాండ్రు ముందు ప్రసంగిస్తూ, స్త్రీ ప్రధానంగా మాత అనీ, ఆయుష్షు చివరలో ఎక్కడ ఉన్న సమ్మం సంభవించినా, ఆమె మాతృహృదయం దాసీన సేవలందించిందని అన్నారు. స్వాతంత్ర్య సంపాదనానంతరం మహిళాభివృద్ధికి దృష్టి కేంద్రీకరించినాని, అంతేకాదు అన్నారు. మహాత్ముని ఆశయాలకోసం జీవితాలను అంకితం చేసిన, మహనీయుల అడుగుజాడలలో నడవాలని ప్రోత్సహించారు.

సంయుక్త కార్యదర్శిని శ్రీమతి అప్పుల జయప్రదాదేవి వందనసమర్పణ చేశారు. మహిళలకు పండ్లు, తాంబూలాలు, పిల్లలకు మిఠాయిలు పంచబడినవి.

రవీంద్రుని జీవితము సాహిత్య గోష్ఠి.

ఫిబ్రవరినెల 8వ తేదీన ఆంధ్ర యువతీమండలి ఆధ్వర్యమున జరిగిన గోష్ఠికి శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారి అధ్యక్షత వహించారు. శ్రీమతులు తురగా జానకీరాణి, లక్ష్మణమణి, అప్పుల జయప్రదాదేవి, ముళ్ళ శారదాదేవి రవీంద్రుని జీవిత విశేషాలు, ఆయన రచనలలోని విశిష్టతలను గురించి ప్రసంగించారు.

ANDHRA MAHILA SABHA

NURSING HOME & NURSES' TRAINING CENTRE

Statistics for the Month of January, 1962.

OUT PATIENT REGISTER:—

No. of Medical cases treated	733
„ „ Surgical „ „	32
„ „ Ante-natal „ „	287
„ „ Post-natal „ „	50
„ „ Gyneac „ „	105
„ „ E.E.N.T. „ „	27
„ „ Dental „ „	6
Total „ „ New Patients	1,240
„ „ „ Old „	819
Grand Total	2,059

ADMISSION REGISTER:

No. of Patients admitted for Normal Deliveries	100
„ „ „ „ „ Abnormal Forceps	7
„ „ Gyneac Cases Treated	35
„ „ Ante-natal cases e False pains	11
„ „ Ante-natal cases Toxaemia	4
„ „ Surgical „	1
„ „ Medical „	24
„ „ Post-Natal „	3
„ „ Babies admitted as Lodgers	103
Grand Total	288

(True Copy)

(Sd.) Dr. K. R. AMBUJA,	(Sd.) Dr. M. PAVANA BAI,	Smt. V. LAKSHMI PARVATHI.
Resident Medical Officer.	*Medical Superintendent.*	*Secretary.*

ఆంధ్ర మహిళా సభ

మైలాపూర్ - మద్రాసు

మహిళా విద్యాలయము : హిందీ, కాశీవిశ్వవిద్యాలయమెట్రిక్యులేషన్, ఆంధ్రా మెట్రిక్, ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలకు శిక్షణ.

పారిశ్రామిక విద్యాలయము : కుట్టు, ఎంబ్రాయిడరీ, ఊలు అల్లికలు, నూలు వడకుట, చేనేత, అప్పడాలు, ముద్రణ, టైపింగ్ ఇత్యాది పరిశ్రమలలో గవర్నమెంటు పరీక్షలకు శిక్షణ, పేద విద్యార్థినులకు ఉచితము.

మహిళా మందిరము : విద్యార్థినులకు వసతి గృహము.

ఆంధ్ర మహిళ : స్త్రీలలో విద్యా వ్యాప్తికై స్త్రీలచే నడుపబడుచున్న సచిత్ర మాసపత్రిక

నర్సింగ్ హోమ్ : స్త్రీ శిశు సంరక్షణాలయం. ప్రసూతిశాల, ఉచిత వైద్యశాల, ఆధునిక సౌకర్యములతో, పంచ వైద్యశాల [illegible] గాంధీగారిచే ప్రారంభింపబడినది, భారత ప్రభుత్వ ఆరోగ్య శాఖవారి నిబంధనల ననుసరించి, సంక్షిప్త నర్సు ట్రయినింగ్ మంత్రసాని పనులలో శిక్షణ యివ్వబడు చున్నది. ఫార్మసీ [illegible] శిక్షణ కూడ యివ్వబడుచున్నది.

ఆర్థోపెడిక్ సెంటర్ : పోలియో వ్యాధిగ్రస్తులైన బాలబాలికలకు సంరక్షణ, చికిత్స యిచ్చు సంక్షేమ కేంద్రము.

ముద్రణాలయము : విద్యార్థినులకు అచ్చుకూర్పు, బైండింగ్, ప్రూఫురీడింగు, మొదలైన పనులందుగా శిక్షణ, ప్రింటింగు జాబ్ వర్కు చేయబడును.

నాగేశ్వర శిశువిహార్ : పిల్లల విద్యావినోద కేంద్రము ప్రాథమిక పాఠశాల నడుపబడుచున్నది.

వనితా బాలవిహార్ : స్త్రీలకు, పిల్లలకు, ఆటలు , ఆటస్థలం

ఆంధ్ర మహిళా సభ, హైదరాబాదు

హైదరాబాదు శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలు : (1) రీజనల్ సెంటర్, (2) సంక్షిప్త విద్యాప్రణాళిక, (3) చేనేత శిక్షణ- ఉత్పత్తి కేంద్రము, (4) పౌర సంక్షేమ కార్యక్రమ పథకము, (5) వసతిగృహము.

"ఆంధ్రమహిళ"

★

ఆంధ్ర రాజధాని స్థాపించానునుండి
'ఆంధ్ర మహిళ' ను ప్రచురించుటకు ఏర్పాట్లు
చేస్తున్నాం. ఇకనుండి తమ చందాలను పంపాలను
కార్యదర్శిని, ఆంధ్ర మహిళా సభ, బర్కత్పుర,
హైదరాబాదుకు పంపండి.

★

ఆంధ్ర మహిళల యొక్క ఏకైక అభ్యుదయ మాస పత్రిక.

సంవత్సర చందా: రు. 6 లు

... Mahila Press, 7/A, Rosary Church Road, Published and Owned by